# గురుపూర్ణిమ విశిష్టత

రచన : బ్రహ్మవిద్వరిష్ఠ తటవర్తి రాజ్యలక్ష్మి



# గురుపౌర్ణమి విశిష్టత



రచన : బ్రహ్మవిద్వరిష్ఠ తటవర్తి రాజ్యలక్ష్మి

మొదటి ముద్రణ : ఆగస్ట్, 2025

ప్రతులు : 2,000

వెల : రూ.60/-

పుస్తకముల కొరకు :-

**తటవర్తి వీరరాఘవరావు,**

తటవర్తివారి వీధి, భీమవరం - 534 201.

సెల్ : 94901 71853, 9440309812

## విషయ సూచిక :

1. గురు పౌర్ణమి విశిష్టత ............................................................ 3


2. మూర్ఖత్వం నుండి ముముక్షత్వం వైపుకి! ...................................... 11

3. అహంకారం ఎలా పోగొట్టుకోవాలి? ............................................. 19

4. మానవ జన్మ గొప్పతనం ............................................................ 26

5. శూద్రత్వం-విప్రత్వం-బ్రాహ్మణత్వం ............................................. 35

6. జీవితంలో విజయం సాధించాలంటే? ........................................... 45



## ధ్యానం చేసే పద్ధతి
## శ్వాస మీద ధ్యాస



ఎవరికి తగిన సుఖాసనంలో వారు హాయిగా కూర్చుని... చేతులు రెండూ కలిపి... కళ్ళు రెండూ మూసుకుని... ప్రకృతి సహజంగా జరుగుతోన్న ఉచ్ఛ్వాస, నిశ్వాసలను గమనిస్తూ వుండాలి!

మధ్యమధ్యలో అనేకానేక ఆలోచనలు వస్తున్నా వాటిని ఎప్పటికప్పుడు 'కట్' చేస్తూ... మళ్ళీ, మళ్ళీ శ్వాస మీదకే... ధ్యాస మరల్చుతూ వుంటే.. క్రమక్రమంగా... ఆలోచనా రహిత స్థితి కలుగుతుంది.... చిత్తవృత్తులు నిరోధించబడతాయి... మనస్సు నిర్విషయం, శూన్యం అయిపోతుంది. మనస్సు శాంతిస్తుంది. ఇదే ధ్యాన స్థితి.

ఈ ఆలోచనా రహిత స్థితిలో కలిగే అనేకానేక శారీరక, నాడీ మండల, ఆత్మానుభవాలను గమనిస్తూ వుండాలి. ఆ స్థితిలో విశ్వమయ ప్రాణశక్తి. అపారంగా శరీరంలోకి ప్రవేశించి నాడీమండలాన్ని శుద్ధి చేస్తుంది. ఆ శక్తి వల్ల రోగాలన్నీ తగ్గుతాయి. నాడీమండలశుద్ధి వల్ల కర్మలు పోతాయి.

ప్రతిరోజూ ఎవరి వయస్సు ఎంతుంటుందో... కనీసం అన్ని నిమిషాలు... తప్పనిసరిగా... రోజుకి రెండు సార్లుగా... ధ్యానం చెయ్యాలి.

# గురు పౌర్ణమి విశిష్టత

గురు పౌర్ణమి ప్రపంచంలో ఉన్న గురువులందరికీ కూడా పుట్టిన రోజే. ఎందుకంటే గురు పౌర్ణమి అంటే ప్రపంచానికి జ్ఞానాన్ని అందించిన వ్యాస భగవానుడి పుట్టిన రోజు. వ్యాస భగవానుడు వేదాలను రాసేవరకు కూడా ఈ జ్ఞానాన్నంతా గురువులు శిష్యులకి మౌఖికంగా తెలియజెప్పేవారు అంటే వాక్కు ద్వారా వాళ్ళ చేత అధ్యయనం చేయించేవారు.

మరి అలాంటి తరుణంలో ఈ కలియుగంలో ప్రజలు జ్ఞానం లేక చాలా అశాంతితో, దుఃఖంతో బాధపడుతూ ఉంటారు అని తన దివ్య దృష్టితో చూసిన పరాశర మహర్షి ఈ కలియుగానికి జ్ఞానం కావాలి, అందరికీ ఈ జ్ఞానం అందాలి అని తన సంకల్పంతో ఒక పుత్రుడ్ని కన్నాడు. ఈ పరాశర మహర్షి ఎవరు అంటే? వశిష్టుల వారి కొడుకు శక్తి... శక్తి యొక్క కొడుకు పరాశర మహర్షి...పరాశర మహర్షికి మత్స్య గంధికి పుట్టినవాడే వ్యాస భగవానుడు.

మొట్టమొదట పరమాత్మ ఈ జ్ఞానాన్నంతా బ్రహ్మదేవునికి శబ్దరూపంగా వినిపించాడు. శబ్ద రూపంగా బ్రహ్మ విన్నాడు కాబట్టి వాటికి శృతులు అని పేరు వచ్చింది. ఈ జ్ఞానం శృతులుగా వుంటే కలియుగంలో మానవులు అర్థం చేసుకోలేరని పరాశర మహర్షి గ్రహించి వ్యాసుని ద్వారా ఆ శృతులని నాలుగు భాగాలుగా విభజించి వేదాలు అని పేరు పెట్టారు.

వేదాలు అంటే జ్ఞానము అని అర్థం. వేదాలు మొత్తం నాలుగుగా విభజించబడ్డాయి.

1) ఋగ్వేదము, 2) యజుర్వేదము, 3)సామవేదము, 4) అధర్వణ వేదం

1) ఋగ్వేదం అంతా కూడా సృష్టిలో ఏమేమి ఉన్నాయో తెలియ

పరుస్తూ, మరి అవి ఏ విధంగా పొందవచ్చో చెప్పబడింది.

2) యజుర్వేదంలో యజ్ఞ యాగాదులు చేసి ఏ విధంగా పొందవచ్చో చెప్పబడింది.

3) సామవేదంలో ఎన్నో ఆధ్యాత్మిక విషయాలు తెలియపరిచారు. అంటే భగవంతుడు ఎవరు? ఎలా చేరుకోవచ్చు? మరి ఈ ప్రాపంచిక జీవితంలో ఎన్ని నేర్చుకున్నా, ఎన్ని పొందినా పరమాత్మని పొందితేనే పరిపూర్ణమైన జీవితం, అదే మానవ జీవితం యొక్క పరమార్థం, లక్ష్యం అని తెలియపరిచారు. పరమాత్మను చేరే అవకాశం ఏ జీవికి లేదు, అది మానవుడికి ఒక్కడికే ఉంది అని సామవేదం చెప్తుంది.

మొదట్లో వేదవ్యాసుడు ఈ మూడు వేదాలనే కనుక్కున్నాడు. కానీ అప్పటి రోజుల్లో యుద్ధాలు జరుగుతున్నప్పుడు రాక్షసుల బలం ఎక్కువగా ఉండేది, దేవతలు ఎప్పుడూ ఓడిపోతూ వుండేవారు. అప్పుడు దేవతలు రాక్షసులను ఏ విధంగా జయించగలం అని అడిగినప్పుడు రాక్షసులను ఓడించడానికి కావలసిన అస్త్రవిద్యని వ్యాసుడు అధర్వణ వేదంలో పొందుపరిచాడు. అలా అధర్వణ వేదాన్ని చివర్లో ఆయన వ్రాయడం జరిగింది. అధర్వణ వేదంలో అంతా కూడా యుద్ధనీతి, వైద్యం చెప్పబడింది, అంటే ఒక మంత్రం చదివి బాణం వేస్తే అది పని చేసేదట.

కానీ భారత యుద్ధం వచ్చాక కృష్ణుడు మంత్ర విద్యను లేకుండా చేశాడు. కలియుగంలో ప్రజలకి స్వార్థం ఎక్కువ ఉంటుందని కృష్ణ భగవానుడికి తెలుసు కాబట్టి, ఆ విద్యను ఉపయోగించి సృష్టిని వినాశనం చేసే అవకాశం ఉందని ఆ మంత్ర విద్యను లేకుండా చేశాడు.

మరి వ్యాస భగవానుడు వేదాలు అలా రాసిపెట్టి భూమి మీద వదిలి వెళ్ళిపోలేదు. వాళ్ళ శిష్యుల ద్వారా ఆయన ప్రచారం చేయించాడు. ఋగ్వేదం పైలుడితో, యజుర్వేదం వైశంపాయనుడితో, సామవేదం జైమిని మహర్షితో, అధర్వణ వేదం సుమంతుడితో ఇలా నాలుగు వేదాలు నలుగురు

శిష్యులతోటి నాలుగు దిక్కులా ప్రచారం చేయించడం జరిగింది.

అయితే నాలుగు వేదాలు వ్రాశాక కూడా వ్యాస భగవానుడు తన దివ్య దృష్టితో కలియుగంలో ప్రజలు ఈ వేదాలు చదివి జ్ఞానవంతులు అవుతారా అని చూస్తే, అవి చదివేవాళ్లే ఆయనకి కనిపించలేదట. అప్పుడు అష్టాదశ పురాణాలుగా అంటే కథల రూపంలో ఆ జ్ఞానమంతా ఆయన పొందుపరచడం జరిగిందట. మరి ఆ అష్టాదశ పురాణాల్ని సూతుడు నైమిశారణ్యంలో శిష్యులకి బోధించి ప్రచారం చేశాడు.

మరి ఇప్పటి వారు ఆ నైమిశారణ్యంలోకి వెళ్లి అక్కడ ఉన్న గుళ్ళన్నీ తిరిగేసి వచ్చేస్తున్నారు కానీ పురాణం ద్వారా వ్యాస భగవానుడు ఏ జ్ఞానం అయితే ఇచ్చాడో అది తెలుసుకోవట్లేదు. ఆ జ్ఞానం మెల్లి మెల్లిగా వెనక్కి వెళ్ళిపోతుంది. అయితే వ్యాసభగవానుడు ఈ వేదాలను చెప్తున్నప్పుడు, గణపతి వ్రాస్తూ.. ఎందుకు ఇవన్నీ వ్రాస్తున్నాము? దీని సారాంశం ఏమిటి? అంటే "పరోపకారాయ పుణ్యం, పరపీడనం పాపం" అని చెప్పాడు.

అంటే మరి ఏ యుగంలో అయినా, ఎప్పుడైనా, ఎక్కడైనా పరులకు ఉపకారం చేసినప్పుడే ధర్మం నిలుస్తుంది, పరులని పీడించినప్పుడు అధర్మం పెరిగిపోతుంది అని చెప్పాడు. ఈ విధంగా ఎన్నో చెప్పినప్పుడు అది చదివి ఆచరించేవాళ్ళు లేరు. మరి వ్యాసుడు ఇవన్నీ వ్రాసి ఇస్తున్నా, ఈ విధంగా చేస్తున్నా ఆయనకి తృప్తి కలగలేదట. మళ్లీ విచారంగా ఉన్నప్పుడు నారదుల వారు భారతాన్ని వ్రాయి అని చెప్పారట. ఆ భారతంలోరనిదే భగవద్గీత.

మరి భగవద్గీత ద్వారా ప్రజలు ఏ విధంగా జీవించాలి? ఎలాంటి ఆహారం తీసుకోవాలి? ఎలాంటి వ్యవహారంలో ఉండాలి? పరమాత్మని చేరుకుంటే కానీ నరుడికి శాంతి లేదు అనే సత్యాన్ని భగవద్గీత ద్వారా చెప్పాలి అని అనుకున్నాడు. అలా నారదుడు చెప్పినప్పుడు మళ్లీ భారతాన్ని వ్రాస్తాడట. అందుకే భారతాన్ని పంచమవేదం అంటారు. వేదాల్లో ఎంత జ్ఞానం ఉందో భగవద్గీతలో కూడా అంతే జ్ఞానం ఉంది.

మానవులు పురాణం కాలక్షేపంగా చదువుతున్నారు, పారాయణ గ్రంథం అనుకుంటున్నారు, కానీ అది మానవులకి ఆచరణ గ్రంథం అనుకోలేదు. అంటే మన జ్ఞానం, మన బుద్ధి ఎంత దిగజారిపోయిందో ఆలోచించుకోవచ్చు. వాళ్ళ ఉద్దేశ్యం ఏమిటి? మనము చేస్తున్న పని ఏమిటి? అని ఆలోచిస్తే ఎంత అల్పజీవులుగా అయిపోయారో అర్థం చేసుకోవచ్చు. మరి ఈ విధంగా ప్రచారం చేసి లోకానికి నిరంతరము జ్ఞానం అందేలా చేసిన వ్యాస భగవానుడి పుట్టిన రోజు జ్ఞానం నేర్పే గురువులందరి పుట్టిన రోజు.

మరి వ్యాస భగవానుడు అలా రచించి వదలకుండా తన శిష్యుల ద్వారా ఎలా ప్రచారం చేయించాడో! మరి పత్రి గారు తాను బోధించిన జ్ఞానం అంతా కూడా అందరికీ చెప్పండి, చెప్పండి  అని ఈ జ్ఞానాన్ని ప్రచారం చేయించారు. ఇలా ప్రచారం చెయ్యడం వల్ల రెండు లాభాలు ఉన్నాయి. 1) చెప్పే శిష్యుడికి మననం అవుతుంది, 2) క్రొత్తవాళ్ళకి శ్రవణం అవుతుంది.

అలాగే పత్రిగారు సత్యం ఒకటే చెప్పి ఊరుకోలేదు అంటే భగవంతుడు ఎవరో తెలియ చెప్పి ఊరుకోలేదు, ఆయన ధర్మం కూడా చెప్పడం జరిగింది. పరులను హింసిస్తే పాపం, పరులకి మేలు చేస్తే పుణ్యం అని వ్యాస భగవానుడు చెప్పినట్టే పత్రి గారు కూడా పరులు అంటే మానవులే కాదు భూమిమీద ఉన్న ప్రతి జీవి ఆత్మ స్వరూపమే కాబట్టి పరజీవులను హింసించకూడదు అని చెప్పారు. అంటే తానే కాకుండా ఎదుట ఉన్న జీవులన్నింటినీ కూడా వాటికి ఆయుష్షు ఉన్నంతవరకు సంపూర్ణంగా జీవించనివ్వాలి. ఏ జీవి అర్ధాయుష్షుతో, అల్పాయుష్షుతో చనిపోకూడదు అని బోధించారు.

భూమిమీద అన్ని జీవుల కంటే అతి  శక్తివంతుడు మానవుడే కానీ ఈ కలియుగంలో  జ్ఞానం పొందక బుద్ధి వికసింప చేసుకోలేక బుద్ధిని దుర్వినియోగం చేసుకుంటున్నాడు, హింస చేసి ఉన్న శక్తిని కోల్పోతున్నాడు. మరి అందుకే పత్రిగారు మొట్టమొదట ఆహారం మీద నియంత్రణ చేశారు.

బుద్ధుడు కూడా శాకాహారం గురించే చెప్పాడు. ఏ జీవి చావకూడదు అని ఆఖరికి యజ్ఞాలను కూడా మానేయండి అందులో జంతు హింస జరుగుతుంది అని చెప్పారు. అలాగే మలయాళ స్వామి కూడా చాలా పోరాడారు.

మరి బుద్ధుడు, మలయాళ స్వామి, తర్వాత పత్రిగారు హింస వద్దు, అని పోరాడటానికి కారణం హింసాయుతమైన ఆహారం తీసుకోవడం వల్లే మానవుడు జ్ఞానం కోల్పోతున్నాడు, పశు లక్షణాలు పెంచుకుంటున్నాడు కాబట్టి.

ఎప్పుడైతే శాకాహారం తీసుకుంటారో, బుద్ధిని పెంచుకుంటారో ఈ మూడు అంటే ఖానా, పీనా, సోనా కాదు. జ్ఞానం పొందడమే మానవుడి లక్ష్యం అని తెలుసుకుని పశువుల్లా కాకుండా పశుపతిగా ఎదగడానికి ప్రయత్నిస్తారు. మరి మాంసాహారం వల్ల స్థూల శరీరము, సూక్ష్మ శరీరము రెండు కూడా నాశనమైపోతాయి. స్థూలదేహం రోగాలతోటి, సూక్ష్మదేహం మలినమైన మనసుతోటి తయారవుతుంది. అంటే ఆహారాన్ని బట్టే మనసు కాబట్టి సరైన ఆహారం తినకపోతే సరైన వ్యవహారంలో ఉండరు.

మానవుని మనసు మాంసాహారం వల్ల అశుద్ధం అవ్వడం వల్ల, రాక్షస గుణాలు వల్ల, తమోగుణం, రజోగుణం పెరిగిపోతున్నాయి. ఈ రెండు గుణాల వల్ల మానవుడు మానవుడిగా జీవించలేక ఒక రాక్షస ప్రవృత్తితో అంటే స్వార్థం, అహంకారం, తనకోసం ఎవరినైనా బాధ పెట్టే తత్వంతో జీవిస్తున్నాడు.

ఇప్పుడు ప్రపంచంలో ఎంత స్వార్థమంటే ధనేషణ, ధారేషణ, పుత్రేషణ అంటే డబ్బు మీద, భార్య మీద, పిల్లల మీద ఈ మూడు తాపత్రయాలే తప్పించి పరహితం కోరే మానవుడు చూద్దామన్నా కనిపించని స్థితిలోకి ప్రపంచం మారిపోయింది.

మరి ఎవరైతే శాకాహారం తీసుకుంటారో వాళ్ళకి ఆత్మశక్తి పెరిగి పోతూ ఉంటుంది. ఎవరైతే జీవుల్ని హింసించి మాంసాహారం తీసుకుంటారో వాళ్ళ ఆత్మశక్తి తగ్గిపోతూ ఉంటుంది.

మరి ఎక్కడా, ఏ వేదము, ఏ ఉపనిషత్తు కూడా మాంసాహారం తినొచ్చు అని చెప్పలేదు, అది క్షుద్ర దేవతలకు ప్రీతికరం అన్నారు.

భగవద్గీతలో "జ్ఞానాగ్ని దగ్ధ కర్మాణం" అని చెప్పబడింది. అయితే ఈ జ్ఞానం ఎందుకు పెరగాలి అంటే అంతకు ముందు జన్మల్లో చేసిన కర్మలన్నీ ఉన్నాయి కాబట్టి, మరి ఈ కర్మల వల్ల పరమాత్మ దర్శనం కాదు కాబట్టి, ఈ జ్ఞానాన్ని పెంచుకోవాలి. ఏ జ్ఞానం? నేను ఆత్మని, సృష్టిలో సర్వజీవులు ఆత్మ స్వరూపాలే, సృష్టి అంతా ఆ చైతన్యంతోనే నడపబడుతుంది, నేనంటూ ఏదీ లేదు, నాదంటూ ఏదీ లేదు, అంతా పరమాత్ముడే అని నువ్వు జ్ఞానం పూర్ణంగా పొందినప్పుడు, ఎవరిని చూసినా నీకు భగవంతుడే గుర్తుకు వస్తాడు. అందరూ ఆత్మ స్వరూపాలే అని నువ్వు జ్ఞానం పొందగలిగినప్పుడు ఈ కర్మలన్నీ దగ్ధమవుతాయి.

అందుకే యోగాగ్ని, జ్ఞానాగ్ని పెంచుకునేవాడు ఒక్క మానవుడే. మిగతా జీవులన్ని భోగజీవులు.

ఇవన్నీ మనకి ఎలా తెలుస్తాయంటే? వ్యాస భగవానుడు వ్రాసిపెట్టి వెళ్ళిపోయాడు. వాటిని అధ్యయనం చేసినవాడు అందరికంటే ఎదిగారు. అధ్యయనం చేయడానికి బద్ధకించేవాడు కర్మలు అనుభవిస్తూ దుఃఖంలో ఉన్నాడు.

ఈ ధ్యానంలోకి వచ్చిన వారు యోగాగ్నిని, జ్ఞానాగ్నిని ప్రజ్వలింప చేసుకొని యోగం ద్వారా పరమాత్మని చేరుకోవచ్చని గురువు ద్వారా తెలుసుకొని నిత్యము యోగం చేస్తున్నారు.

ఒక గుడి కట్టినప్పుడు అఖండ దీపం వెలిగిస్తారు. తర్వాత పూజారులు ఒకళ్ళ తర్వాత ఒకళ్ళు వచ్చి ఆ అఖండ దీపాన్ని ఆరకుండా నూనె పోస్తూనే ఉంటారు. ఆ విధంగా తర్వాత వాళ్ళూ చేస్తారు. అలాగే పత్రిగారు ధ్యానం, జ్ఞానం అనే అఖండ దీపం వెలిగించారు. దాన్ని రాఘవరావు గారు జ్ఞానబోధ అనే నూనె పోసి రోజూ ప్రజ్వలించేటట్టు చూసుకుంటున్నారు.

ఈ విధంగా తెలుసుకున్న మనమందరం కూడా అఖండ జ్యోతుల్లా ఉండాలి కానీ, ఆరిపోయే దీపాల్లా ఉండకూడదని నిత్యము ధ్యానం చేస్తూ, జ్ఞానము పెంచుకుంటూ ఒక అగ్ని లాగా ప్రజ్వరిల్లుతున్నాం. ఈ యోగాగ్ని, జ్ఞానాగ్ని ఎప్పుడు ఆరిపోయేవి కావు. ఈ జ్ఞానం మనదాకా వచ్చింది అంటే వ్యాస భగవానుడు మనకి పెట్టిన బిక్షే.

అయితే ఒక్క ఆధ్యాత్మిక విద్య గొప్పది, ప్రాపంచిక విద్య గొప్పది కాదు అంటే అది మన మూర్ఖత్వమే అవుతుంది. పరా విద్య, అపరా విద్య రెండూ గొప్పవే. రెండు విద్యలు ఉన్నవాడికే ఆత్మజ్ఞానం, బ్రహ్మజ్ఞానం పొందడానికి అర్హత ఉంది అని వ్యాస భగవానుడే చెప్పడం జరిగింది. ఎందుకంటే అపరావిద్య నేర్చుకోకపోతే పరావిద్య లో గొప్పవాళ్ళు కాలేరు.

జ్ఞాన మార్గంలోకి వచ్చాక సత్యం తెలుసుకోకుండా, జ్ఞానం తెలుసు కోకుండా, ఏమి ఇవ్వబడిందో తెలుసుకోకుండా, ఆలోచించకుండా నోటికి ఏది వస్తే అది మాట్లాడితే అది కూడా కర్మే. పత్రి గారు చెప్తూ ఉండేవారు సృష్టిలో ఉన్నవన్నీ సరి అయినవే. నువ్వు ఏది ఉపయోగించాలి, ఏది ఉపయోగించకూడదు అని తెలుసుకొని ప్రవర్తించాలి. జ్ఞానం పెరిగినవాడు కరెక్ట్ గా ఏది? ఎలా? ఉపయోగించుకోవాలో తెలుసుకుంటాడు. జ్ఞానం లేనివాడు ఏది పడితే అది గుడ్డిగా అనుకరిస్తాడు అని చెప్పేవారు.

నేను ఆత్మని, ఆత్మ శక్తే, ఆత్మ యొక్క చైతన్యమే ఈ సృష్టినంతా నడిపిస్తుంది. ఈ పరమ సత్యాన్ని పరలోకాలకి వెళ్లే వరకు మరిచి పోకూడదు. అక్కడికి వెళ్లేది దేహం కాదు, ఆత్మ అని గుర్తుంచుకోవాలి.

ఈ ఆత్మకి ఈ శరీరం ఒక పరికర మాత్రమే. పరికరం నువ్వు కాదు. పరలోకానికి వెళ్లే వరకు ఈ శరీరం అనే పరికరాన్ని చాలా జాగ్రత్తగా ఉంచుకుంటూ, ఉపయోగించుకుంటూ, ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి వెళ్ళడానికే నీకు శరీరం ఇవ్వబడింది.

దాన్ని దుర్వినియోగం చేశావా ఆత్మ హంతకుడివి అవుతావు. దాన్ని

ఉపయోగించుకుంటే గొప్పవాడవి అవుతావు, దైవంగా ఎదుగుతావు. ఇది ఆత్మ తెచ్చుకున్న శరీరం. దీని మీద నీకు ఎప్పుడూ నిర్లక్ష్యం ఉండకూడదు. దాన్ని అపురూపంగా, పదిలంగా ఉంచుకుంటేనే నువ్వు సాధన చేసి యోగాగ్నిని, జ్ఞానాగ్నిని పెంచుకుని ఆత్మని దైవం దగ్గరికి చేర్చే మార్గాన్ని ఏర్పాటు చేయగలవు.

మరి కర్మ ఉంటే వెళ్ళలేవు కాబట్టి జ్ఞానం ద్వారా కర్మలన్నీ దగ్ధం చేసుకునే శక్తి వస్తుంది. ఇది ఒక్క మానవుడికే ఇచ్చిన వరం. దాన్ని సద్వినియోగం చేసుకుని సాధన చేస్తూ, జ్ఞానం పెంచుకుంటే మరి అంతకంటే గొప్పవరం ఇంకొకటి లేదు. జీవితంలో కోట్లు ఉన్నా పొందలేని ఆనందం ధ్యానసాధనలో పొందవచ్చు.

మరి ఈ సత్యాన్ని తెలుసుకోవడానికి అవకాశం ఇచ్చిన వ్యాస భగవానుడికి, మనకి చెప్పిన గురువుగారికి కోటి కోటి ధన్యవాదాలు.

ఈ కలియుగంలో అందరూ పొందుతున్న జ్ఞానం వ్యాస భగవానుడు చెప్పిన వేదాల వల్ల ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రాలు, అష్టాదశ పురాణాలు, భారతం వల్లే పొందుతున్నారు. ప్రపంచానికి జ్ఞానాన్ని అందించిన వ్యాస భగవానుని పుట్టిన రోజు అందరూ ఎంతో సంతోషంగా జరుపుకోవాలి. కాబట్టి అందరూ పండుగగా భావించాలి. అందుకే జ్ఞానులందరికీ గురుపౌర్ణిమ అంటే వ్యాస పూర్ణిమ గొప్ప పండుగ.

అందుకే లోకంలో అందరూ ఈ గురు పూర్ణిమకి వ్యాసభగవానుని గుర్తు చేసుకుంటారు, గురు పూర్ణిమ జరుపుకుంటారు.

# మూర్ఖత్వం నుండి ముముక్షత్వం వైపుకి!

మనం ఎటు నుంచి ఎటు ప్రయాణం చేస్తున్నాం? పుట్టినప్పుడు జీవుడిగా ఎలా ఉంటున్నాం? మరి ఏ ప్రయత్నం చేసి దైవంగా ఎదుగుతున్నాము? మూర్ఖత్వం నుంచి ముముక్షత్వంలోకి ఎలా అడుగు పెడతాం? అసలు మూర్ఖత్వం ఎప్పుడు వస్తుంది? దాని నుంచి ఎప్పుడు, ఎలా బయట పడతాం? ఇవన్నీ తెలుసుకుందాం.

ఒక ఆత్మ పరమాత్మ నుంచి విడువడి భూమి మీదకు వచ్చినప్పుడు రకరకాల జన్మలు తీసుకుని చిట్ట చివరగా మానవ జన్మ తీసుకుంటుంది. మరి మానవ జన్మ తీసుకున్నప్పుడు ఎలా ఉంటారంటే? ఈ ప్రపంచం శాశ్వతమని, శరీరం శాశ్వతమని అహంకారంతో, అజ్ఞానంతో ప్రవర్తిస్తారు. ఈ అహంకారం, అజ్ఞానం ఎంత ఎక్కువగా ఉంటే అంత పరమ మూర్ఖుల్లా ఉంటారు. కానీ వారు అలాగే ఉండరు, అభిప్రాయం మారుతూ ఉంటుంది. అందుకే ప్రతి జన్మ ఎదుగుదలే కోసమే అని గురువులు చెప్తూ ఉంటారు.

జీవితంలో ముందు ప్రాపంచిక విద్యలు నేర్చుకుంటారు. దానివల్ల డిగ్రీలు వస్తాయి, పదవులు, సంపదలు వస్తాయి కానీ మూర్ఖత్వం పోదు. కానీ పూర్వజన్మ సుకృతం ఉంటే ఈ స్థితి దాటొచ్చు.

ఇది వర్తమానంలో ఉన్న స్థితి కాదు. ఎవరైనా ఆధ్యాత్మికతలోకి వచ్చారు అంటే వాళ్ళకి ఖచ్చితంగా పూర్వజన్మ సత్కర్మల ఫలితం, పుణ్య కర్మల ఫలితము ఉంటేనే కానీ రాలేరు. పరమ మూర్ఖులు కూడా మోక్ష స్థితిని ఒకే జన్మలో పొందవచ్చు అని ఎంతో మంది భూమిమీద నిరూపించారు. మరి గమనిస్తే ఈ మధ్యకాలంలో వేమనను తీసుకున్నా, త్రేతా యుగంలో వాల్మీకిని తీసుకున్నా మనకి అర్థమవుతుంది.

రత్నాకరుడికి చదువు లేదు, బోయవాడు. ఆయన అజ్ఞానంలో

ఉన్నప్పుడు ఎన్నో తప్పులు చేశాడు. కానీ నారదుల వారు జ్ఞానాన్ని బోధించాక గొప్ప ఋషి అయ్యాడు, వాల్మీకిగా మారాడు.

పుట్టుకతో అందరూ అజ్ఞానంతో ఉండొచ్చు ఎన్నో తప్పులు చేయొచ్చు. ఇక్కడ తప్పులు అంటే  స్వార్థం కోసం ఎదుటి వాళ్ళని బాధ పెట్టడం అలా బాధ పెట్టడం తప్పు అని కూడా గ్రహించరు. కాని మీకు తప్పు అయినది ఎదుటివారికి కరెక్ట్ అవ్వచ్చు, మీరు కరెక్ట్ అనుకున్నది ఎదుటివాళ్ళని బాధ పెట్టి ఉండొచ్చు. కానీ గురువు వచ్చాకే సత్యాన్ని తెలుసుకునే అవకాశం ఉంటుంది. ఆ గురువు రాకముందు అసత్యంలో జీవిస్తూ అదే సత్యమనే భ్రాంతిలో వుంటూ.. అజ్ఞానాన్ని పోగొట్టుకోరు.

కానీ పూర్వజన్మ సుకృత్వం వల్ల  గురువు వచ్చిన తరువాత ఆత్మవిద్య నేర్చుకుంటే అదే మానవ జన్మకి చిట్టచివర లక్ష్యం అయిపోతుంది. అందుచేత తెలియని విషయాలు ఎవరు చెప్పినా వాళ్ళని  గురువులుగా స్వీకరించాలి.

జీవితంలోకి గురువు వచ్చాక సత్యం అర్థమవుతుంది. కానీ సత్యాన్ని దర్శించాలి అంటే  ఎవరి జీవితంలోనైనా మొట్టమొదట ఉండాల్సింది సాధన. ఎందుకంటే ప్రతి మనిషి మనసును బట్టే ప్రవర్తిస్తాడు. అంటే మనసు ఏం చెప్తే అదే చేస్తాడు. ఆ మనసు ప్రపంచం వైపు తిరిగి ఉన్నప్పుడు లోక వాసనలతో మనసు కల్మషం అవుతుంది, మురికి అవుతుంది. ఈ లోకవాసనలు ఉన్నంత కాలం  స్వార్థమే ఉంటుంది, ఎదుటి వారి గురించి ఆలోచించరు.

ఇవే కాకుండా ఈ మురికి  మనసు అరిషడ్వర్గాలతో స్థూలమై పోతుంది. అంటే ఈ మనసు పెరిగి పెరిగి పెద్దది అవుతూ వుంటుంది. మనసు ఎప్పుడు ప్రపంచం వైపు తిరిగి ఉంటుందో, ఎన్ని కోరికలు ఉంటాయో, ఎంతగా అరిషడ్వర్గాలకి బానిసలు అవుతారో, మనసు అంత స్థూలంగా ఉంటుంది.

గత జన్మల పుణ్యం వల్ల గురువు వచ్చినప్పుడు స్థూలంగా ఉన్న

మనసుని ప్యూరిటీగా, సూక్ష్మంగా చేసుకున్నప్పుడే నువ్వు ఎవరో నీకు తెలుస్తుంది.

అయితే గురువు దగ్గరికి వచ్చాక మొట్టమొదటగా సంయమనం పాటించాలి. సంయమనం అంటే మన పట్ల మనం కఠినంగా ఉండాలి, ఎదుటి వాళ్ళ పట్ల ఉదారంగా ఉండాలి. ఎందుకు మన పట్ల మనం కఠినంగా ఉండాలి? అంటే మనం కఠినంగా లేకపోతే మనకి ఇంద్రియ నిగ్రహం రాదు. ఇంద్రియ నిగ్రహం ఎందుకు ఉండాలి? అంటే ఇంద్రియాల వల్లే ఈ మనసు స్థూలమైపోతుంది.

ఇప్పుడు ఏదైనా చూడకూడని విషయం ఒక్కసారి కూడా చూడకపోతే మనసు చాలా హాయిగా ఉంటుంది. ఒక చూడకూడని విషయం చూస్తూ, దాని గురించి పది మందితో మాట్లాడుతూ, ఆ విషయాలు ఎవరైనా చెప్తే వింటూ ఉంటే ఈ సూక్ష్మంగా ఉన్న మనసు స్థూలమైపోతుంది. అది ధ్యానానికి ఇబ్బంది. అందుకే గురువు మొట్టమొదట చెప్పేది ఏమిటంటే? ఇంద్రియ నిగ్రహం ఉండాలి అంటారు. ఇంద్రియ నిగ్రహం అంటే అస్సలు చూడకూడదని కాదు.

చూడకూడనివి చూడకూడదు, వినకూడనివి వినకూడదు, అనకూడనిది అనకూడదు, తినకూడనివి తినకూడదు, ఇలా కొన్ని నియమాలు పాటించాలి. కారణం మనసు ప్రపంచం వైపు తిరిగి స్థూలమైంది కాబట్టి, దాన్ని సూక్ష్మం చేయాలి కాబట్టి, ఇంద్రియాలను బట్టే మనసు స్థూలమైపోయింది కాబట్టి, దానివల్ల మనిషి అరిషడ్ వర్గాలని తగ్గించుకోలేకపోతున్నాడు కాబట్టి, అది తగ్గించుకోవాలంటే ఇంద్రియ సంయమనం ముందు కావాలి.

ఆ ఇంద్రియ సంయమనం పాటించేటప్పుడు నీ పట్ల నువ్వు చాలా కఠినంగా వ్యవహరించ గలగాలి. ఎందుకంటే? ప్రపంచం వైపు తిరిగి నువ్వు ఆనందంగా లేవు. ఆనందంగా ఉండడం కోసం, మీ స్వరూపాన్ని మీరు తెలుసు కోవడం కోసం కఠినంగా వ్యవహరించగలగాలి. గురువు కలిసిన వెంటనే

చెప్తాడు నువ్వు శరీరం కాదు ఆత్మవి. ఆత్మే భగవంతుడు, ఆ భగవంతుడు నువ్వే అయి ఉన్నావు అని ఇన్ని విషయాలు మనకు బోధించినా ఆ మనసుకున్న గుణాల వల్ల, ఆ స్థూల మనసు వల్ల నమ్మకం రాదు.

అందుకే గురువు మన ఆహారాన్ని జాగ్రత్తగా తీసుకోవాలి అని చెప్తాడు. మరి ఆహారం వల్ల మనసు ఏర్పడుతుంది కాబట్టి, ఇంద్రియ నిగ్రహంలో మొట్టమొదటిది పాత్ర ఆహారానిదే. ఆహారం ఎంత జాగ్రత్తగా తీసుకుంటామో అంత బాగా మనసు ప్యూరిఫై అవుతుంది. మనసు ప్యూరిఫై అవ్వడం అంటే నేనైనా కష్టపడాలి కానీ, ఎదుటి వాళ్ళని ఎప్పుడూ కష్ట పెట్టకూడదు అనుకోవడం. ఇది మహాత్ముల లక్షణం.

మీ ఆనందం కోసం ఎదుటి వాళ్ళని కష్టపెట్టడం మూర్ఖుల లక్షణం. అందుకే ఇక్కడికి వచ్చేటప్పటికి మీరు ముందు మనసును కంట్రోల్ చేస్తూ, వాక్కుని అదుపులో ఉంచుకుంటూ, సరైన ఆహారం తీసుకుంటూ, సరైన వ్యవహారంలో వుండాలి. ఇది ఇంద్రియ సంయమనం.

అలాగే సాధన చేస్తున్నప్పుడు పట్టుదల, సహనము ఉండాలి. ఇవన్నీ సాధనలో ఉన్నత స్థితికి చేరడానికి మార్గాలు అవుతాయి. సాధన చేస్తున్నప్పుడు ఇంకా ఇంకా చెయ్యాలి అనుకోవాలి కానీ తృప్తి పడకూడదు. తృప్తి పడితే బద్ధకం ప్రవేశిస్తుంది. ఒక్కొక్కసారి సాధన చేసినప్పుడు ఎంతో కష్టంగా అనిపిస్తుంది కానీ, ఆ కష్టాన్ని కూడా ఇష్టంగా మార్చుకోవడం అలవాటు చేసుకోవాలి.

ఆధ్యాత్మిక యోగంలో ప్రవేశించడం అంటే ఇంద్రియ నిగ్రహం, పట్టుదల, సహనం ఇవన్నీ అలవాటవ్వాలి. అప్పుడే ఎంతో చక్కగా సాధనలో ముందుకు వెళ్తారు ఎప్పుడైతే నువ్వు బాహ్యం నుంచి అంతరంలోకి వచ్చావో అప్పుడు ఆత్మను తెలుసుకోడానికి, ఆత్మ దగ్గరికి చేరుకోవడానికి ప్రయత్నం చేస్తున్నట్టే. ఆధ్యాత్మిక మార్గము అంటే ఆత్మతో అనుసంధానం అవ్వడానికి

నీ మనసు ప్రయత్నిస్తుంది అని అర్థం.

ఇక్కడ మనసు, ఆత్మ కలయికనే ఆత్మ యోగం అని, దాన్నే ఆధ్యాత్మిక యోగం అని అంటారు. భాహ్యంగా ఉన్న మనసుని, అంతరంలోకి తీసుకు రావడమే ఆధ్యాత్మిక యోగంలో ప్రవేశించడం. ఈ ఆధ్యాత్మిక యోగంలో ప్రవేశించిన వారు బాహ్య విషయాలు తగ్గించుకుంటూ, ఇంద్రియ సంయమనం పాటిస్తూ, పట్టుదలగా ధ్యానం చేస్తూ, మరి గురువు మాటల్ని వింటూ, ఇంకా ముందుకు వెళ్ళినప్పుడు వారిలో మెల్లి మెల్లిగా దుర్గుణాలు పోయి మంచి గుణాలు ప్రవేశిస్తూ ఉంటాయి.

మంచి గుణాలు ప్రవేశించడం అంటే స్వార్థం పోతుంది, త్యాగబుద్ధి వస్తుంది. అంటే నేనెందుకు చేయాలి అనే స్వార్థంతో ఉన్న వారు **"సర్వజీవుల సేవే సర్వేశ్వరుడి సేవ"** అని తెలుసుకుని త్యాగబుద్ధితో జీవిస్తారు. అలా సేవా మార్గంలో ఉంటేనే భగవంతుడి కృప కలుగుతుంది అని తెలిసిన్నప్పుడు, సేవ, ప్రేమ, త్యాగము లాంటి గుణాలు అలవాటు చేసుకున్నప్పుడు, వారిలో అరిషడ్ వర్గాలు కూడా శాంతిగా ఉంటాయి. అవి శాంతిగా ఉండడం అంటే అసలు లేకపోవడం కాదు, అదుపులో వుంటాయి. అంటే అవసరమైనప్పుడు ఉపయోగించుకోవాలి. కానీ, చీటికీ మాటికీ అవన్నీ విజృంభించకుండా ఉన్నప్పుడు ఆధ్యాత్మిక మార్గంలో ఆత్మవైపు ప్రయాణిస్తారు.

ఒకే మాటలో చెప్పాలంటే బాహ్యంగా ఉన్న మనసుని అంతరంలోకి, ప్రాపంచిక విషయాల వైపు తిరిగి ఉన్న మనసుని ఆత్మ వైపుకి తిప్పుతున్నారని అర్థం చేసుకోవాలి. అలా ఈ మనసుని భిన్నత్వం నుంచి ఏకత్వానికి తీసుకొస్తారు అంటే సృష్టిని చూస్తే భిన్నత్వంలో ఉంటుంది, కానీ ఆత్మ వైపు తిరిగినప్పుడు ఏకత్వం అంటే అంతా ఒక్కటే, అంతా ఆత్మమయమే అని అర్థం అవుతుంది. రూపాలు చూస్తే మనసు భిన్నత్వంలో ఉంటుంది. కానీ, ఆ రూపాలు వెనుకనున్న చైతన్యాన్ని చూడగలిగితే ఏకత్వంలోకి వస్తారు.

యోగము అంటే కలయిక, అంటే మనసుని ఆత్మలో లయం చేయడం. అప్పుడు అది మనసుగా ఉండదు, ఆత్మగా ఎదిగి మిగిలిపోతుంది. అందుకే ఎవరైనా సేవా మార్గంలో ఉన్నా, ఆధ్యాత్మిక విషయాలు బోధిస్తున్నా, ఆధ్యాత్మికంగా ఉన్నత స్థితి కలుగుతుంది. అంతేకాదు నువ్వే దేవుడవని తెలుసుకోవాలి, ఆత్మ దర్శనం పొందాలి అని  చెప్తున్నప్పుడు, అటువంటి పనులు చేస్తున్నప్పుడు వీడు ఆత్మగా జీవిస్తున్నాడు, వీడి పనులన్నీ ఆత్మోన్నతి కలిగించే పనులే అని  అర్థమవుతుంది.

ఇవన్నీ సాధించాలి అంటే ఆ గురువు చెప్పిన సాధన, ఆచార్య సాంగత్యం, స్వాధ్యాయం, సేవ ఇవన్నీ తూ.చా. తప్పకుండా ఆచరిస్తూ ఉంటే మోక్ష స్థితికి వెళ్తారు. చెప్పడం ఎవరైనా చెప్తారు, పండితులు కూడా చిలకల్లా పలుకుతారు. కానీ అలా పలికే వాళ్ళు మోక్ష స్థితికి వెళ్లలేరు, కారణం ఆచరణ ముఖ్యం. అందుకే పత్రిగారు **"తాను ఆచరించి, పది మంది చేత ఆచరింపచేసే వాడే ఆచార్యుడు అవుతాడు అని చెప్పారు".**

అందుకే నువ్వు ఆచరించిన మాటలే పది మందికీ చెప్పు. చెప్పడం చాలా తేలిక కాని చెప్పేవాళ్ళందరూ ఆచార్యులు అవ్వరు. ఆచరించి చెప్పేవాడే ఆచార్యుడు అవుతాడు. అందుకే ఊరికే ఆచార్యులు అనే బిరుదులు అందరికీ ఇవ్వలేదు. అందుకే  గొప్పగా ఎదిగిపోయామని ఎవ్వరు అనుకోవద్దు. గురువు చెప్పింది ఎంతవరకు ఆచరించాను? చెప్పిన ప్రతి విషయాన్ని ఆచరించగలుగు తున్నానా? అని ప్రశ్నించుకోండి. ఆచరిస్తే చెప్పు. ఆచరించని మాటలు చెప్పడం వల్ల ప్రజల్లో నమ్మకం ఉండదు, మాటకు విలువ ఉండదు.

అందుకే మోహక్షయమే మోక్షము అన్నారు శంకరాచార్యులవారు. మోహాలు ఉన్నంతసేపు దుఃఖమే. మోహం లేని స్థితిలోనే నువ్వు దుఃఖం లేని స్థితిలో ఉంటావు. మరి ఈ మొహం బంధం నుంచి  పుడుతుంది. నేను, నావాళ్ళు అనే  బంధం పోవాలి, నా శరీరం, నా రక్త సంబంధీకులు అనుకుని

మురిసిపోకూడదు.

కారణం బంధం శాశ్వతం కాదు. నేను దేహం కాదు ఆత్మని అని గురువు చెప్తాడు. ఆత్మైన నాకు ఎవరితోటి బంధం లేదు అనుకుంటూ ఉండాలి. ఎందుకంటే? నేను శరీరాన్ని అనుకుంటే దుఃఖం, నేను ఆత్మని అనుకుంటే దుఃఖం లేని స్థితి వస్తుంది. నేను ఆత్మ అనుకుంటే అన్నిటిని వదలగలరు, నేను శరీరం అనుకుంటే అన్నిటిని పట్టుకుంటారు.

మరి సత్యం తెలిసినా సత్యాన్ని ఎందుకు పట్టుకోలేకపోతున్నారు అంటే? నీకు ఎక్కడో చిన్న అనుమానం ఉంది. గురువు మాట మీద అనుమానం, సత్యం మీద అనుమానం. హృదయపూర్వకంగా భగవంతుడిని మీరు ప్రేమించట్లేదు. "లోకులు ఏమనుకుంటున్నారో అని చేస్తున్నారు కానీ, లోకేశుడు ఏమనుకుంటున్నాడో అని చేయట్లేదు".

అందుచేత లోకులు ఏమనుకున్నా లోకేశుడు మెచ్చే పనులు, నచ్చే మాటలు మాట్లాడితే భూమిమీద ఉండగానే మోక్ష స్థితికి వెళ్తారు. ఏనాడు భగవంతుడి కృప వల్ల నీకు గురువు వచ్చాడో.. ఆయన మాటలు తూచా తప్పకుండా పాటించాల్సిన అవసరం ఉంది. అప్పుడే ఆ మూర్ఖత్వాన్ని వదులుతారు, దుఃఖాన్ని వదులుతారు, బంధాలను వదులుతారు.

అసలు బంధం ఉంటేనే బాధ, భయం. బంధం పోతుందేమో అని బాధ, లోకులు ఏమనుకుంటారో అని భయం. ఈ రెండిటి వల్ల బంధాలు వచ్చాయి. బంధం ఉన్నన్నాళ్ళు దుఃఖం పోదు, మూర్ఖత్వం పోదు. అవి రెండు పోవాలి అంటే గురువు చెప్పినట్టు సాధన, స్వాధ్యాయం చేయాలి. అలాగే ఆహార నియమాలు కఠినంగా పాటించాలి. ఈ మూడూ ఉంటే మనిషి ఉన్నత స్థితి వైపుకి వెళ్తాడు, మోక్ష స్థితిలో ఉండగలుగుతాడు.

అందుకే **"మూర్ఖుడిగా పుట్టడం తప్పు కాదు, అజ్ఞానిగా పుట్టడం తప్పు కాదు, కానీ జ్ఞానిగా మరణించాలి".** నీ జీవితంలో గురువు వచ్చినప్పుడు

అజ్ఞానం నుంచి జ్ఞానం వైపు వెళ్ళాలి, మూర్ఖత్వం నుంచి ముముక్షత్వం వైపు వెళ్ళాలి అనే ప్రయత్నం చేయాలి. లేకపోతే ఈ సాధన నీకు ఉపయోగపడనట్టే. అందుచేత ఎంత సాధన చేసామన్నది కాదు? సాధన చేశాక నేను ఏం వదులు కున్నాను? విషయ విరక్తి కలిగిందా? బాహ్యాన్ని వదిలేనా? లేదా? అని పరిశీలించుకోవాలి.

నువ్వు విషయాసక్తి వదిలితేనే ఆధ్యాత్మికంలో ఉన్నత శిఖరాలకి ఎదగగలుగుతావు. బాహ్యం నుంచి అంతరంలోకి ప్రయాణించిన నువ్వు ఆత్మవని తెలుసుకుని, ఆత్మగా భూమిమీద బ్రతకడమే మోక్ష స్థితి. మనసు నేను జీవుడిని, శరీరాన్ని అనుకుంటే అందరి దగ్గర నుంచి అన్నీ కావాలనుకుంటావు. అదే నేను ఆత్మని, నేనే భగవంతుడిని అని తెలుసుకుంటే అందరికీ ఇవ్వాలను కుంటావు. కానీ పుచ్చుకోవడంలో దుఃఖం ఉంది, ఇవ్వడంలో ఆనందం ఉంది అని తెలుసుకోవాలి.

ఈ ఆనందాన్ని ఎవరికి వాళ్ళు అనుభవించాలి అందుకే మూర్ఖత్వం నుంచి ముముక్షత్వం వైపుకు ప్రయాణం చేస్తేనే మానవ జన్మని సార్థకం చేసుకున్నట్లు. దానికి మంచి సాధన ఉండాలి. సాధనకు అనుకూలంగా శరీరాన్ని, మనసుని ఉంచుకోవాలి. ఈ రెండు ఆహారం వల్ల వస్తాయి కాబట్టి ఆహారాన్ని మితంగా, సరిగ్గా తింటే, సరైన వ్యవహారం వుంటుంది. అప్పుడు ఈ రెండు స్థితుల్ని దాటి ఆత్మ స్థితిలోకి ప్రవేశించి ఆత్మ స్థితిలో ఉంటారు, ఆత్మగా మిగిలిపోతారు. ఆత్మగా ఎదగడం అంటేనే మోక్ష స్థితికి వచ్చినట్లు.

# అహంకారం ఎలా పోగొట్టుకోవాలి?

అందరూ కూడా ఆత్మని అన్వేషిస్తున్నారు. అంటే ఆత్మ దర్శనం కోసం, ఆత్మానుభూతి కోసం ప్రయత్నం చేస్తున్నారు. మరి ఇంత ప్రయత్నం చేస్తున్నా ఇంకా ఎందుకు సాధించలేకపోతున్నారు అంటే? మీలో ఉన్న లోపాలు, అపోహాలు వదులుకోలేదు కాబట్టి.

ఆ లోపాలు సరిదిద్దుకునే వరకు ఆత్మానుభూతి కలగదు. కానీ సజ్జన సాంగత్యంలో పాల్గొన్నప్పుడు మాత్రమే ఎక్కడ పొరపాటు చేస్తున్నారు? అన్నది తెలుసు కుంటారు. అప్పుడు ఆ పొరపాట్లు సరిదిద్దుకుంటూ ముందుకి వెళ్తారు.

మీకు ఎన్నో విషయాలు తెలుసని అనుకుంటారు. కానీ అన్నీ తెలియవు, అన్నీ తెలుసుకుంటే భూమిమీద ఉండడం ఎందుకు? అందుకే అన్నీ తెలుసని అనుకోవడం అహంకారం, ఇంకా తెలుసు కోవాలి అనుకోవడం వినయం అంటారు. ఎంత వినయంగా ఉంటే అంత జ్ఞానం పెరుగుతూ ఉంటుంది. అహంకారం ఉన్నప్పుడు నేర్చుకోవాల్సినవి లేవు అనుకుంటారు. అహంకారం లేకపోతే ఇంకా నేర్చుకోవాల్సినవి ఉన్నాయి అని అనుకుంటారు.

అందుచేత అసలు అహంకారం అంటే ఏమిటి? అది ఎలా ఏర్పడు తుంది? ఈ అహంకారాన్ని ఎలా పోగొట్టుకోవాలి? అనేవి తెలుసుకుందాం. ప్రాపంచిక జీవితంలో ఉన్న మీరు ఆధ్యాత్మిక జీవితంలోకి ప్రవేశించాక ఒక్కొక్క మెట్టు ఎదగాలి. ప్రాపంచిక జీవితంలో ధర్మం–అధర్మం, సుఖం–దుఃఖం లాంటి ద్వందాలన్నీ ఉంటాయి. ఇవన్నీ మనసు, బుద్ధి యొక్క లక్షణాలు. వీటితో ఆత్మకు అసలు సంబంధమే లేదు.

ఆత్మకు కతృత్వ, భోక్తృత్వాలు ఉండవు. నేను చేస్తున్నాను అనేది కతృత్వ భావన. అంటే ఈ పని నేను చేస్తున్నాను, ఈ పని నా వల్ల అవుతుంది అనేది కతృత్వం. కష్టసుఖాలు నేను అనుభవిస్తున్నాను అనుకుంటే భోక్తృత్వం.

ఉదాహరణకి మీరు ఒక పని చేశారు, దానికి చాలా బాగా చేశారని

అందరూ ప్రశంసించారు. అలా పొగిడేటప్పటికి సంతోషం వస్తుంది. ఆ సంతోషం మనసు అనుభవిస్తూ ఉంటుంది. అందుకే బాహ్యా ప్రపంచంలో చేసే ప్రతి పని కూడా నేను చేస్తున్నాను, నేను కర్తని అనుకుంటుంది బుద్ధిలో ఉన్న అహంకారం. మరి నాకు దుఃఖం దానివల్ల, దీని వల్ల, వాళ్ళ వల్ల, వీళ్ళ వల్ల వచ్చింది, నా భర్త కష్టాలు పెడుతున్నాడు, మా ఇంట్లో వాళ్ళు కష్టాలు పెడుతున్నారు అని పదే పదే అనుకోవడమే భోక్తృత్వం.

నేను చేస్తున్నాను అనే భావం బుద్ధిలోనిది. నేను అనుభవిస్తున్నాను అన్న భావన మనసులోనిది. **"చేస్తున్నాననే భావం కతృత్వం, అనుభవిస్తున్నాననే భావం భోక్తృత్వం".** ఈ రెండూ మనసువి, బుద్ధివి. ఈ రెండు కలిస్తేనే అహంకారం ఏర్పడుతుంది.

ఈ అహంకారం మితిమీరినప్పుడు మీరు ఎన్నో పనులు చేస్తున్నాను అని అనుకున్నప్పుడు బుద్ధిలో అహంకారం పెరిగి పోతుంది. అలాగే కొన్ని విషయాల్లో సంతోషము వస్తుంది, కొన్ని విషయాల్లో దుఃఖము వస్తుంది. పొగిడినప్పుడు సంతోషం వస్తుంది, విమర్శించినప్పుడు దుఃఖము వస్తుంది.

మరి ఈ రెండు అనుభవిస్తూ వాళ్ళ వల్ల వచ్చింది వీళ్ళ వల్ల వచ్చింది అని మీకు మీరే అనుకుంటారు. అలా బుద్ధితో, మనసుతో తాదాప్యం చెందుతూ ఉంటారు. జీవితంలో కాసేపు దుఃఖం, కాసేపు సంతోషం, కొద్దిమంది మీద అనురాగం, కొద్దిమంది మీద ద్వేషం ఇవన్నీ అహంకారానికి సంబంధించినవే. కాని ఇవి అనుభవిస్తూ అనుభవిస్తూ కర్మలను పోగేసుకుంటారు.

అందుకే పత్రి గారు చాలాసార్లు చెప్పారు. ప్రతిదానికి కామెంట్లు, జడ్జిమెంట్లు చేయొద్దు అని. దాన్ని మనం ఏదొ ఒక కొటేషన్‌గా తీసుకుని పది మందికి చెప్తున్నారే కానీ దాని లోతుల్లోకి వెళ్లి ఎందుకు సార్ మాకు చెప్పారు? అని ఆలోచించడం లేదు. వాడి వల్ల దుఃఖం వచ్చింది అని విమర్శిస్తున్నారు. వాళ్ళ వల్ల దుఃఖం వచ్చింది అని అంటున్నావు అంటే నీ మనసు ఆ దుఃఖంతో

తాదాప్యం చెందింది. నువ్వు జడ్జిమెంట్ ఇచ్చి నీ మనసుకి ఇంకా బలం చేకూరుస్తున్నావు.

వాళ్ళు ఇలాంటి వాళ్ళు, అలాంటి వాళ్ళు అని జడ్జిమెంట్ ఇస్తున్నారు అంటే నీ బుద్ధిలో అది తప్పు, ఒప్పు అని జడ్జిమెంట్ ఇస్తున్నావు. కాబట్టి నీ బుద్ధిలో కర్తృత్వ భావం ఉంది. ఆ కర్మకు కారణం వాళ్ళైతే నువ్వెందుకు జడ్జిమెంట్ ఇవ్వడం? అవసరం లేదు కానీ ఆగరు, ఆలా అహంకారాన్ని పెంచుకుంటారు. **"ఎప్పుడైతే ఎదుటి వ్యక్తిని విమర్శిస్తున్నారో, ఎప్పుడైతే ఎదుటి వ్యక్తి గురించి నిర్ణయాలు తీసుకుంటూ ఉంటారో, మీలో అహంకారం పెరుగుతూ ఉంటుంది".**

అందుకే కతృత్వ, భోక్తృత్వాలు వుంటే అహంకారం పెంచుకుంటూ వుంటారు. అహంకారం ఎలా ఏర్పడింది అని చెప్పడానికి అష్టావక్రుల వారు చెప్పిన విషయం ఏమిటి అంటే? కతృత్వ, భోక్తృత్వాల వల్లే అహంకారం ఏర్పడుతుంది. అవి వదిలిపెడితే అహంకారం వదిలిపోతుంది.

ఈ కతృత్వ, భోక్తృత్వాలు రెండు వదిలి నువ్వు సాక్షిగా ఉండగలగాలి. ఎందుకంటే ఆత్మకు సాక్షి తత్వమే కానీ, చెప్పేది లేదు, అనుభవము లేదు. అందుకే ఆత్మ స్థితిలో ఉన్న వ్యక్తి సాక్షిభూతంగా చూస్తాడు.

శంకరాచార్యుల వారు సాధకుడికి శ్రవణం, మననం, నిధి ధ్యాస, సాక్షాత్కారం అని నాలుగు ఉండాలని చెప్పారు. అంటే గురువు దగ్గర శ్రద్ధగా వినాలి, అది శ్రవణం. విన్నది పదే పదే మననం చేసుకోవాలి. ఒకసారి విని వదిలేస్తే అది అధమ శ్రవణం అవుతుంది, పదే పదే మననం చేసుకుంటే అది బాగా నీలో స్థితమై నిధి ధ్యాసగా మారుతుంది. అంటే నువ్వు ఆత్మవి అనే ధ్యాస నీలో నిధిగా మిగులుతుంది. ఇప్పుడు బంగారం గనిలో బంగారం ఎక్కువ ఉంటుంది. అలాగే లోహాలు, ఖనిజాలు గనుల్లో దొరుకుతాయి. ఇప్పుడు చూస్తున్నారు బొగ్గు గనులు లోనికి తవ్వే కొద్ది బొగ్గు దొరుకుతుంది.

మరి ఇలాంటి గనుల్లో అన్నీ ఎక్కువ దొరుకుతాయి. దాన్నే నిధి

అంటారు. అలాగే మన హృదయంలో ఉన్న ఆ గనిలో ఆత్మ అనే నిధి ఉంది. అంటే నువ్వు ఆత్మవి అని గురువు చెప్పినప్పుడు పదే పదే మననం చేసుకున్నప్పుడు, నేను ఆత్మని అనే భావం మనలో స్థితమవుతుంది. అందుకే నిధి ధ్యాసన అంటారు. అంటే నీకు ఆ భావం స్థిరపడాలి. అలా స్థిరపడినప్పుడు అన్నిటిని సాక్షిగా గమనిస్తావే కానీ దేనిని కూడా కామెంట్లు, జడ్జెమెంట్లు చేయవు అని శంకరాచార్యులు ఈ నాలుగు విషయాలు చెప్పడం జరిగింది.

బుద్ధి, మనసు నేను అనుకుంటున్నావు. ఈ కతృత్వ, భోక్తృత్వాలు రెండు నావే అని అనుకుంటే బుద్ధిలో అహంకారం, మనసులో అహంకారం పెరిగి మితిమీరిన అహంకారమై ఈ అహంకారమే గర్వంగా తారాస్థాయికి చేరుకుంటుంది.

మరి అందరూ పొగిడినప్పుడు కానీ, ఏదైనా చేస్తున్నప్పుడు కానీ, అహంకారం మితిమీరినప్పుడు నేను చేసిందంతా కరెక్టే అని గర్వపడతావు. అందుకే ఏది కూడా మాట్లాడకుండా, విమర్శించకుండా, మనసుతోటి తాతాప్యం చెందకుండా, బుద్ధితోటి తాదాప్యం చెందకుండా ఉంటే ఈ అహంకారాన్ని తగ్గించుకోవచ్చు.

అంటే ఏం చేయాలి? జరగాల్సింది జరుగుతుంది అని సాక్షిగా చూడాలి. ఆధ్యాత్మిక జీవితంలోకి అడుగు పెట్టాక ధ్యాన సాధన చేస్తున్నప్పుడు ఆత్మ నుంచే మీకు ఎక్కువ సంకేతాలు వస్తాయి. అలాంటప్పుడు ఆ పనులు కొన్ని చేయాలి అనుకుని చేస్తూ ఉంటారు. మరి అలా పరమాత్మ గురించి మీరు పని చేస్తున్నప్పుడు అంటే ధ్యానం చెప్పడం కానీ, ధ్యానం క్లాస్ అరేంజ్ చేయడం కానీ, ఇలాంటివి ఏమన్నా చేస్తూ ఉంటే అది పరమాత్మ ఆదేశం, మరి దాని ఫలితం కూడా ఆయనదే అనుకోకుండా నేను చేస్తున్నాను అన్నారంటే మీకు అహంకారం ఉన్నట్లు.

అంటే మీ బుద్ధి అహంకారంతో మిళితమై ఉంది. అలాగే క్లాసు గ్రాండ్ సక్సెస్ అయింది, నాకు ఎంత హ్యాపీగా ఉందో అంటారు. అంటే

దాని ఆనందం మనసు అనుభవించింది. అందుకే బుద్ధిలో ఉన్న అహంకారం, మనసులో ఉన్న అహంకారం ఈ రెండు అహంకారాలు ఉండి కిందకి దిగుతున్నావు. ఆత్మ వల్ల చేస్తున్నాను అనే భావం లేదు.

ప్రాపంచికంగా జీవించేవాడికి తెలియకపోవచ్చు. ప్రాపంచిక జీవితంలో ఏదైనా చేస్తే నేను పెద్ద ఇల్లు కట్టానండి, నేను పెద్ద కారు కొనుక్కున్నానండి అని ప్రతిదీ కూడా మేనుకి సంబంధించి మాట్లాడుతూ ఉంటారు. నేను కాబట్టి చేశాను, నేను కష్టపడ్డాను, నేను ఇది చేశానని, అది చేశానని ఆ మాట ప్రాపంచిక జీవితంలో సహజంగా వాడేస్తారు.

కానీ ఆధ్యాత్మిక జీవితంలో నువ్వు చేయాలి అని వచ్చే నీ భావం, నీ సంకల్పం ఆత్మ నుంచే నీకు వస్తూ ఉంటుంది. కానీ నువ్వు ఈ ఎరుకని కోల్పోయినప్పుడు ఇంకా మనసుకి, బుద్ధికి పెత్తనం ఇచ్చి కతృత్వ, భోక్తృత్వాల్లో జీవిస్తున్నప్పుడు నీకింకా శరీరం నేననే భావన వదలలేదు అని పరమాత్మకు అర్థమవుతుంది, గురువుకీ అర్థమవుతుంది. ఈ రెండూ వదులుకోవాలి, నేను ఆత్మని, ఈ భూమిమీద ఇది జరగాలి అన్నది పరమాత్మ సందేశం, పరమాత్మ సంకల్పం అది నా చేత చేయించబడింది అని తెలుసుకోవాలి.

ఆధ్యాత్మికతకు చెందిన ప్రతి పని మీ చేత చేయించబడుతుందే కానీ మీరేమీ చేయట్లేదు, నేను చేస్తున్నాను, నాకు సంతోషం వచ్చింది, దుఃఖం వచ్చింది అని కతృత్వం, భోక్తృత్వం నీ మీద వేసుకుంటే  మనసుకి, బుద్ధికి అహంకారాన్ని పెంచినట్లే. అదే అష్టావక్రులవారు జనకుడికి ఈ బోధ చెప్తూ మొట్టమొదటి సందేశం బంధం ఎలా ఏర్పడిందో చెప్పి, ఆ బంధం మనసుది, బుద్ధిది కాబట్టి ఈ బుద్ధికి, మనసుకి అహంకారం తగ్గించాలి. అంటే నేను చేస్తున్నాను అనే భావం వదిలి, నాకు దుఃఖం వచ్చింది, నాకు సంతోషం వచ్చింది అనే భావం వదిలేయి అప్పుడు మనసు, బుద్ధి అహంకారంతో తాదాప్యం చెందదు అన్నారు.

కతృత్వం, భోక్తృత్వం నీ మీద వేసుకున్నావు కాబట్టే నువ్వు ఇంకా

జీవుడిగా భూమి మీద వ్యవహరిస్తున్నావు, ఆ అహంకారాన్ని పెంచి పోషించు కుంటున్నావు. అహం అంటే నేను శరీరం అనుకున్నప్పుడే నేను చేస్తున్నాను అనే భావం వస్తుంది. బాహ్యంగా ఒకవేళ చెప్పవలసిన పరిస్థితే వస్తే బాహ్యంలో ద్వంద్వంలో ఉండమన్నాడు కానీ, అంతరంలో వెంటనే ఇవి ఏవి నా ధర్మాలు కాదు. అంటే ఆత్మ ధర్మాలు కాదు అని తెలుసుకోవాలి.

కతృత్వ భోక్తృత్వాలు కానీ, అహంకార మమకారాలు కానీ, రాగ ద్వేషాలు కానీ ఏవి ఆత్మ ధర్మాలు కావు. కాబట్టి ఆత్మ సర్వము సాక్షిగా గమనిస్తుంది. నేను కూడా నా శరీరాన్ని ఉపయోగిస్తున్నాను కానీ, ఆత్మ శక్తితో పని చేస్తున్నాను. కాబట్టి వాటికి చెందిన ఏ ఫలితాలు నావి కావు.

అంటే ఒక పని చేస్తున్నప్పుడు ఎవరైనా పొగిడితే నా వల్ల జరిగింది అనుకుంటున్నావు, సంతోషపడుతున్నావు, ఎవరైనా తిడితే ఎంత కష్టపడి నేను చేసినా నన్ను అందరూ విమర్శిస్తున్నారు అని దుఃఖ పడుతున్నావు అంటే రెండిటిని నువ్వే స్వీకరిస్తున్నావు కాబట్టి ఇంకా నువ్వు దేహ స్థితిలోనే ఉన్నావు. దేహ స్థితిలో ఉన్నప్పుడు అన్నీ ఉంటాయి. అహంకారం ఉంటుంది, మమకారం ఉంటుంది, రాగము ఉంటుంది, ద్వేషము ఉంటుంది, ధర్మం, అధర్మం అన్ని ద్వంద్వాలు వచ్చేస్తాయి.

మీరు ద్వంద్వాతీత స్థితికి చేరాలి. అంటే నువ్వు చేస్తున్నా చేయనట్టు, ఫలితాన్ని స్వీకరించకుండా అంటే ఆ కతృత్వ, భోక్తృత్వాలు లేకుండా ఉండాలి. ఇలా చేస్తే బాగుంటుంది అని బుద్ధితో నిర్ణయం తీసుకున్నావు కానీ అది నేను కాదు పరమాత్మ యొక్క ఆజ్ఞ వల్ల నేను చేస్తున్నాను, ఈ రెండిటిని చేయడానికే నాకు అధికారం ఉంది కానీ దీని ఫలితం స్వీకరించడానికి నాకు అధికారం లేదు అనే భావంతో వుంటే అప్పుడు నువ్వు ఆత్మస్థితిలో ఉన్నట్టు.

నువ్వు శరీరానికి, మనసుకి, బుద్ధికి ప్రాముఖ్యం ఇవ్వకుండా ఉండగలిగే స్థితి సాధన వల్లే వస్తుంది. ఇన్ని తెలుసుకున్నా అలా ఉండలేక పోతున్నావు అంటే ఇన్ని జన్మల నుంచి మనోస్థితిలో, బుద్ధి స్థితిలో, శరీర

స్థితిలో బ్రతికారు. జన్మ జన్మల నుండి శరీరం అన్నట్టు బ్రతికారు. అందుచేత ఈ వాసనలు అంత తొందరగా పోవు.

అలా నేను శరీరం అనే భావంతో వచ్చిన మీకు ఆధ్యాత్మిక జీవితంలో అడుగు పెట్టిన వెంటనే గురువు వచ్చి చెప్పిన మొట్టమొదటి మాట నువ్వు దేహం కాదు ఆత్మ. ఆనాటి నుండే మీరు ఏ పని చేస్తున్నా నేను చేస్తున్నాను అని కాకుండా నా చేత చేయించబడుతోంది అనే భావంతో చెయ్యాలి. అలా చేస్తే శరీరాన్ని, మనసుని, బుద్ధిని పని చేయడానికి ఉపయోగించుకుని ఫలితం మాత్రం పరమాత్మకి వదిలేస్తారు.

బాహ్యంగా ఏ పని చేస్తున్నా కనిపించేది ఈ శరీరమే కాబట్టి ఫలానా వాళ్ళు చేస్తున్నారని ఇతరులు అంటారు, కానీ నువ్వు సరే అనుకుంటూ అంతరంలో ఆత్మపై కృతజ్ఞతా భావం ఉండాలి. ఒక పని చేయడానికి నేను ఒక పనిముట్టునే కానీ లోపల ఉన్న ఆత్మే అన్నీ చేయిస్తుంది అనే భావంతో ఉండాలి.

ఏ పని చేస్తున్నా ఆయన ఆజ్ఞగా, ఆదేశంగా భావించి చేయాలి. నువ్వు ఆత్మ స్థితిలో జీవించినప్పుడు, నీ ప్రతి పని విశ్వం కోసమే అయినప్పుడు నీకు అనంతంగా సందేశాలు ఇవ్వబడతాయి. నీ ఇన్నర్ నుంచి ఏ సందేశం వచ్చినా పరమాత్మ యొక్క ఆదేశంగా భావించాలి. నువ్వు ఆత్మను గుర్తించినప్పుడు, నువ్వు ఆత్మగా జీవించినప్పుడు, నీకు ఆత్మ దర్శనం కలుగుతుంది. ఆత్మానుభూతి కలుగుతుంది. పరమాత్మ నుంచి సందేశాలన్నీ కూడా నీకు అందుతాయి. అవి నువ్వు విశ్వానికి ఇవ్వగలగాలి.

ఆత్మశక్తి లేనిదే ఈ శరీరం ఆంగుళమైనా కదలలేరు, ఈ మేనుకి శక్తినిచ్చేది ఆత్మే అని తెలుసుకుంటూ, ఆ ఆత్మ శక్తిని పెంచుకునే ధ్యానం నిరంతరం చేస్తూ ఉంటే ఏదో ఒక రోజుకి ఆత్మానుభూతి పొందుతారు. అప్పుడు నేను చేస్తున్నాను, నేను అనుభవిస్తున్నాను అని కతృత్వ భోక్తృత్వాల వల్లే ఏర్పడిన అహంకారం తరిగిపోతూ ఉంటుంది.

# మానవ జన్మ గొప్పతనం

మానవులు పరిణామ క్రమంలో ఎన్నో రకాల జన్మలు తీసుకుంటారు. క్రిమి కీటకాలుగా, పక్షులుగా, నాలుగు కాళ్ళ జంతువులుగా జన్మలు తీసుకొని, చిట్ట చివరగా మానవ జన్మ తీసుకుంటారు. అన్నిటికన్నా ఈ మానవ జన్మే గొప్పది అని పెద్దలు అంటారు. మరి మానవ జన్మ ఎందుకు గొప్పది? అన్నది విపులంగా తెలుసుకుందాం.

ఖనిజాలలో, రాళ్లల్లో చైతన్యం ఉంది కానీ అది వ్యక్తం చేసే శక్తి వాటికి లేదు. అలాగే చెట్లలో చైతన్యం ఉంది కానీ అవి కొద్దిగా వ్యక్తం చేస్తాయి. చూడండి రాళ్ళకి ఇంకో రాయి పుట్టదు. కానీ చెట్లు చలిస్తాయి కానీ చరించవు. కానీ విత్తనాల రూపంలో పునరుత్పత్తి చేస్తాయి. కానీ తన అనుభవాన్ని ఏ చెట్టు వ్యక్తం చేయలేదు. మనిషి నాకు బిడ్డ పుట్టాడు అని చెప్పగలరు. కానీ ఏ చెట్టు కూడా నేను ఒక విత్తనాన్ని ఇచ్చాను, ఆ విత్తనం నుండే చెట్లు వస్తాయని చెప్పే శక్తి చెట్లకి లేదు.

మరి జంతువులు చరిస్తాయి, చలిస్తాయి, పునరుత్పత్తి చేస్తాయి. అంటే ఆవుకి ఒక దూడ పుట్టిందనుకోండి, అది ప్రేమగా దగ్గరికి తీసుకొని నాకుతుంది. కాని అది ఎదుగుతున్న కొద్ది బుద్ధి లేదు కాబట్టి అది ఏ విధంగా ఉంటుంది అని దాని అనుభవాలని గ్రహించే శక్తి వాటికి లేదు. జంతువుల్లో అనుభవాలు ఉంటాయి అంటే మమకారం ఉంటుంది, బిడ్డ వస్తే నాకుతుంది. దగ్గర తీసుకుంటుంది, పాలిస్తుంది కానీ అది వ్యక్తం చేసే బుద్ధి జంతువులకు లేదు.

అంటే ఇక్కడ రాళ్ళల్లో వ్యక్తం చేసే శక్తే లేదు, చెట్టు ఇంకొక చెట్టుకి విత్తనం జన్మనిస్తుంది కానీ అది చెప్పే మనసు, బుద్ధి చెట్లకు లేదు. జంతువులు అనుభవాలు పొందుతాయి కానీ దాన్ని గ్రహించే శక్తి, బుద్ధి లేక అవన్నీ

గ్రహించలేకపోతున్నాయి.

మరి ఈ మూడు రకాలని చూస్తే మానవుడికి మాత్రమే బుద్ధి ఉండి తన ప్రతి అనుభవాన్ని వ్యక్తం చేయగలుగుతున్నాడు, తన అనుభూతుల్ని వ్యక్తం చేస్తున్నాడు. అంటే ఇక్కడ మానవుడికి బుద్ధి ఉంది. ఆ బుద్ధి వలన మాత్రమే తన అనుభవాల్ని, అనుభూతులని వ్యక్తం చేస్తున్నాడు అంటే సృష్టిలో ఏ జీవికి ఇవ్వని బుద్ధి అనే శక్తి ప్రకృతి మానవుడికి ఇచ్చింది.

అందుకే సృష్టిలో 84 లక్షల జీవరాసులకంటే మానవుడు గొప్పవాడు అని చెప్పగలుగుతారు. మానవుడు అనుభూతులు చెప్పగలడు, అనుభవాలు చెప్పగలడు, తన నిజ స్వరూపం తెలుసుకోగలడు, ఈ బుద్ధిని ఉపయోగించి మహాత్ముడు కాగలడు. మరి నిజ స్వరూపం ఏమిటి అంటే? తాను ఆత్మ, తాను పరమాత్మ యొక్క అంశ అని తెలుసుకోగలిగే జన్మ మానవ జన్మ. అయితే, ఆ బుద్ధిని సక్రమంగా ఉపయోగించగలిగిన వారు మహాత్ములు అవుతున్నారు.

ఆ బుద్ధిని నాశనం చేసుకుని, దుర్వినియోగం చేసుకుని, సరిగ్గా ఉపయోగించని వారు దానవుడిగా, నికృష్టుడిగా, నిరర్థక జీవిగా మిగిలి పోతున్నారు. అందుకే ఏ తప్పు చేసినా బుద్ధి లేదా అని తిడతారు. ఇంకొంచెం పెద్దవాళ్ళై ఇంకా తప్పు చేస్తే బుద్ధీ, జ్ఞానం లేదా అని తిడతారు. అదే జంతువులు చేలల్లో పడి తింటే వాటిని కొట్టి బెదిరిస్తారు కానీ దానిని బుద్ధి లేదా, జ్ఞానం లేదా అని ఏ జంతువునీ తిట్టరు.

మరి ఎందుకు మానవులు తప్పు చేస్తే ఇలా తిడుతున్నారు? అంటే మానవ జన్మ తీసుకున్నాక ఆ బుద్ధిని ఉపయోగించి జ్ఞానాన్ని పొంది, తానెవరో తెలుసుకొని, తానే పరమాత్మ అని తెలుసుకుని దైవంగా ఎదగగలిగే అంత గొప్ప శక్తి “బుద్ధిది”. మరి ఆ బుద్ధిని ఉపయోగించకుండా ఇంకా నికృష్టుడిగా జీవిస్తున్నప్పుడు, చిన్న చిన్న తప్పులకి ముందు బుద్ధి లేదా అని తిడతారు.

పెద్ద పెద్ద తప్పులు చేస్తే బుద్ధి, జ్ఞానం లేదా అని తిడుతూ ఉంటారు.

అయితే ఈ మానవులు రకరకాలుగా మనకి వ్యక్తమవుతారు.

1) జంతు స్వభావం ఉన్న మానవులు.

2) మానవ స్వభావం ఉన్న మానవులు.

3) దైవత్వం ఉన్న మానవులు.

మరి వీళ్ళ గురించి తెలుసుకుందాం.

**1) జంతు స్వభావం ఉన్న మానవులు:**

వీళ్ళు తమోగుణంలో ఉంటారు. అప్పుడే జంతు జన్మల నుంచి మానవ జన్మకు వచ్చిన వాళ్ళు, వీళ్ళు తమ ఆనందం కోసం ప్రక్కవాళ్ళని హింసిస్తారు. వీరిలో తమోగుణం ఎక్కువగా ఉన్నప్పుడు శరీర స్థితిలోనే ఉంటారు, వీళ్ళకి కోరికలు ఎక్కువ ఉంటాయి. మీరు గమనిస్తే శరీర స్థితిలో, మనోస్థితిలో ఉన్న వాళ్ళకి చాలా ఎక్కువ కోరికలు ఉంటాయి. వీళ్ళు ఎంతసేపు ఆహారం, నిద్ర, మైధునాలతో ఉంటారు. అంటే శారీరక సుఖాలు కోరుకుంటూ ఉంటారు, అలాగే జీవిస్తారు.

దానికే జీవితమంతా వెచ్చిస్తారు కానీ బుద్ధిని ఉపయోగించరు. ఇప్పుడు చూడండి ఎవరినైనా హింసించి వాళ్ళ కోరిక తీర్చుకుంటున్నారు అంటే వీళ్ళు బుద్ధిని ఉపయోగించటం లేదు. అవతల వ్యక్తి బాధపడతాడు అని అనుకోరు. అంటే అది ఎంత నికృష్టమైన జన్మ. ఎలా వుంటుందంటే ఒక గొడ్డుకి గాని, ఆవుకి గాని ఆకలి వేస్తే పచ్చగడ్డి దొరకకపోతే చేలల్లోకైనా వెళ్లి తినేస్తూ ఉంటుంది. అవతల వాడి చేను పాడైపోతుందనే ఆలోచన దానికి ఉండదు.

మరి పశువృత్తి గల మానవులు అవతలవాడిని హింసించైనా, బాధ పెట్టి అయినా తన సుఖాలు సంతోషాలు తీర్చుకుంటారు. ఈరోజు ప్రక్కవాడి గురించి ఆలోచనే లేకుండా ఎవరి ఇష్టం వచ్చినట్టు వాళ్ళు వ్యవహరిస్తున్నారు.

అవతలవాడు బాధపడతాడని కానీ, అవతలవాడు కష్టపడతాడని కానీ, ఆలోచించకుండా మాటల ద్వారా హింసిస్తున్నారు, చేత ద్వారా కూడా హింసిస్తున్నారు. వీళ్ళనే పశు ప్రవృత్తి గల మానవులు అంటారు.

అలాంటి వాళ్ళని మన చుట్టూ ఉన్న ప్రపంచంలో ఎంతో మందిని చూస్తున్నాం. వీళ్ళు జీవితమంతా శరీర సుఖానికి, మానసికమైన సుఖానికే ప్రాధాన్యం ఇస్తూ ఉంటారు.

**2) మానవ స్వభావం ఉన్న మానవులు:**

వీళ్ళు రజోగుణంలో ఉంటారు. రజోగుణంలో ఉన్నవాళ్ళు కర్మలు ఎక్కువగా చేస్తూ ఉంటారు. కర్మ అనగానే పాపము అనుకోకండి. వాళ్ళు ఎప్పుడూ ఖాళీగా ఉండరు, ఏదో ఒక పని చేస్తూ ఉంటారు. ఇప్పుడు ఉన్న స్థితి కంటే కూడా ఇంకా ఉన్నత స్థితికి ఎదగాలి అని వాళ్ళు అనుకుంటారు. రజోగుణం అనగానే నికృష్టమైన జన్మ అనుకుంటాం. ఇప్పుడు రావణాసురుడినే తీసుకుంటే ఏదో ఒక కోరిక వల్ల నాశనం అవ్వచ్చు, దైవం కాలేకపోయాడు కానీ, సాధనలో ఆయన శక్తివంతుడు, అష్టసిద్ధుల్నే వశం చేసుకున్నవాడు.

అలాగే మానవుల్లో చాలామంది అందరికంటే గొప్పగా ఉండాలని, నిరంతరము శ్రమపడి సంపాదిస్తూ ఉంటారు. వాళ్ళకి ధర్మము తెలుసు, శాస్త్రాల మీద నమ్మకం ఉంటుంది, మంచి మీద నమ్మకం ఉంటుంది, భగవంతుడి మీద నమ్మకం ఉంటుంది. వాళ్లు కష్టపడకుండా ప్రక్కవాడికి సహాయం కూడా చేస్తూ ఉంటారు. అందుకని వాళ్ళు పుణ్యం కోసం చేస్తే చేయొచ్చు కానీ దాన ధర్మాలు కూడా ఎక్కువే చేస్తూ ఉంటారు.

అంటే స్వార్థం కోసం జీవించడం అన్నది తమోగుణ లక్షణం అయితే, ప్రక్కవాడిని బాధ పెట్టకుండా, కష్టపెట్టకుండా, తాను కష్టపడకుండా నాకు ఉంది కాబట్టి నేను ఇస్తాను అని ఎదుటివాడికి సహాయం చేసే వాళ్ళు చాలామంది ఉంటారు. మరి ఈ విధంగా రజోగుణం ఉన్నవాళ్ళు కర్మలు

ఎక్కువగా చేస్తారు.

తమోగుణం ఉన్నవాళ్ళు కర్మ చేయడానికి బద్ధకిస్తే, రజోగుణం ఉన్నవాళ్ళు కర్మలు చేస్తారు. బాగా డబ్బు సంపాదించిన వారిని మీరు చూస్తే వారు నిరంతరము వ్యాపారమో, ఉద్యోగమో చేస్తూ అహర్నిశలు పాటు పడుతూనే ఉంటారు కానీ బద్ధకించి పడుకోరు. అలాగే ఒక పని మొదలు పెడితే అయ్యేవరకు నిద్రపోరు. వీళ్ళు శాస్త్రాలని గౌరవిస్తారు. గురువుల్ని గౌరవిస్తారు. మరి ధర్మం గురించి నేర్చుకుంటూ ఉంటారు. దాన ధర్మాలు చేస్తారు. ఏది చేస్తున్నా వాళ్ళు కష్టపడి చేయరు, ఇష్టపడి చేస్తారు. పుణ్యం వస్తుందనే చేస్తారు కానీ ఇష్టంతోనే చేస్తారు.

**3) దైవత్వం ఉన్నవాళ్ళు :**

వీళ్లు సాత్విక గుణంలో ఉన్నవాళ్ళు. వీళ్ళు ఎప్పుడూ కూడా దైవంగా ప్రజలకి ఏదో ఒక సహాయం చేస్తూ ఉంటారు. తాను కష్టపడినా ఎక్కువగా ప్రజల ఉపకారం చూస్తారు, శాస్త్రాలు అధ్యయనం చేస్తారు, ధర్మాన్ని తెలుసు కుంటారు, గురువుల్ని గౌరవిస్తారు. ఇలాంటి వాళ్ళకే సద్గురువులు దొరుకుతారు. సద్గురువులు దొరికే వరకు వీళ్ళు స్థిమిత పడరు. ఎందుకంటే వీళ్ళ అన్వేషణ చాలా ఎక్కువగా ఉంటుంది.

ఎందుకంటే సత్వగుణంలోకి వచ్చారు కాబట్టి సత్యాన్ని తెలుసు కోవాలని, సత్యం మీద ఆసక్తి ఎక్కువగా ఉంటుంది. వీళ్ళకి ఎన్ని పూజలు చేసినా, నోములు చేసినా, యజ్ఞ యాగాదులు చేసినా ఇంకా ఏదో తెలుసు కోవాలనే తపన వీరి లోపల ఉంటుంది. ఆ తపనే తపస్సుగా మార్చు కుంటారు. వీళ్ళ తపనను చూసే పరమాత్మ ఒక సద్గురువుని వాళ్ళకి అందించినప్పుడు, ఆ సద్గురువు చెప్పిన బోధ విన్నప్పుడు, వీళ్ళ మనసు శాంతిస్తూ ఉంటుంది.

రాఘవరావు గారిని చూసుకుంటే చిన్నప్పుడు ఎప్పుడో ఒక స్పీచ్‌లో పరమాత్మ గురించి విన్నారు, అక్కడి నుంచి మరి వెంకటేశ్వర స్వామి ఇష్టమని

తిరుపతి వెళ్ళినా, గుడి కట్టినా, ఆయన అంతరంలో ఆ పరమాత్మ గురించి అన్వేషణ జరుగుతూ ఉంది. మొదట్లో బాగా డబ్బు సంపాదిస్తే ప్రపంచంలో గౌరవం ఎక్కువ ఉంటుంది, దానధర్మాలు ఎక్కువ చేసేయొచ్చు అనుకునేవారు.

దానాలు చేస్తే భగవంతుడు మెచ్చుతాడని ఎక్కువ దాన ధర్మాలు చేసేవారు. ప్రజలకు ఉపయోగపడే పనులు ఎక్కువ చేయాలని ఉచిత ఇన్స్టిట్యూట్ పెట్టడం, ఉచిత హోమియో హాస్పిటల్ ఏర్పాటు చేయడం లాంటి కార్యక్రమాలు చేసేవారు. ఎన్ని చేసినా లోపల తృప్తి లేక ఇది కాదు నాకు కావాల్సింది అనుకుంటూ, చివరాఖరికి నాకు సత్యం చెప్పే గురువు కావాలి అని గురువు కోసం కొన్ని ఆశ్రమాలకి వెళ్లి అన్వేషించారు, ఎక్కడా నచ్చలేదు. మరి వాళ్ళు చెప్పే దాంట్లో ఈయనకి తృప్తి కలగలేదు.

ఇక్కడ గమనించండి మీరు తయారుగా ఉన్నప్పుడు మీకు గురువులు అందరూ నచ్చరు. బాధ గురువులు నచ్చరు, బోధ గురువులు నచ్చరు, సద్గురువులు మాత్రమే నచ్చుతారు. అంటే ఇంకా జన్మలను పెంచే గురువులు బోధ గురువులు అవుతారు. మరి సద్గురువులు ఏం చేస్తారంటే? జన్మలు తగ్గడానికి ఎలాంటి కర్మలు చేయాలో నేర్పుతారు. పత్రిగారి పరిచయం అయ్యేవరకు రాఘవరావు గారు పుణ్య కర్మలే చేసేవారు.

ఆయన పరిచయమయ్యాక  పుణ్య కర్మలు చేస్తే మళ్లీ భోగం వస్తుంది. జన్మ వస్తుంది కానీ ఆత్మ కర్మలు చేసేవారికి జన్మ రాహిత్యం, మోక్షం ఉంటుంది అని చెప్పినప్పటి నుంచి ధ్యానసాధన చేయడం,  జ్ఞానం పెంచుకోవడం, ఆ జ్ఞానాన్ని అందరికీ పంచాలని ఒక్కొక్క ఊరు తిరిగి చెప్పడమే కాదు, ఈ జ్ఞానాన్ని వాళ్ళు మర్చిపోకుండా ఉండాలని ఎన్నో పుస్తకాలు ప్రింట్ చేసి అందరికీ చేరే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు ఆయనకి జీవితంలో తృప్తి అనేది కలిగింది.

అంటే దైవత్వం ఉన్న మానవులు ఏం చేస్తారంటే? తన యోగం,

తన క్షేమం కంటే కూడా ప్రజల యోగం, ప్రజల క్షేమం ముఖ్యమని తలుస్తూ ఉంటారు. ఇలాంటి వాళ్ళు నూటికో, కోటికో ఒక్కళ్ళు ఉండొచ్చు. అందరూ అలాంటి వాళ్ళే అయితే ఇది కలియుగం అవ్వదు, కృతయుగం అయిపోతుంది.

మరి ఈ విధంగా దైవత్వ మానవులు తన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని దైవం వైపు నడిపించడానికి ప్రయత్నిస్తూ ఉంటారు. ఆ తపన ఉన్న వాళ్ళకి సద్గురువులు దొరుకుతారు. వాళ్ళు నిర్దేశించినట్టు వీళ్ళు ముందుకి వెళ్తూ ఉంటారు. అప్పటికి కానీ వాళ్ళకి తృప్తి, ఆనందము ఉండదు.

అలాంటి వాళ్ళు వాళ్ళ శరీరాన్ని, మనసుని పట్టించుకోకుండా తిరుగుతారు. చాలామంది మీకు ఇంత వయసు వచ్చినా ఇంత బాగా ఎలా తిరుగుతున్నారు అని నన్నూ, ఆయన్నీ అడుగుతుంటారు. మీరు ఎప్పుడైతే శరీరానికి, మనసుకి ప్రాముఖ్యం నఇవ్వకుండా ఆత్మకి ప్రాముఖ్యం ఇస్తూ, తన చుట్టూ ఉన్నవారి ఆత్మోద్ధరణ కోసం తపన పడుతూ ఉంటారో ఈ శరీరానికి, మనసుకి కష్టం కలగకుండా మీ యోగక్షేమాలు ప్రకృతి ద్వారా పరమాత్మ జాగ్రత్తగా చూసుకుంటూనే ఉంటాడు.

మీకు తెలుసు రాఘవరావు గారు రీసెంట్‌గా పొరపాటున యాసిడ్ నోట్లో పోసుకున్నా దానినుంచి బయట పడి మళ్లీ చక్కగా తిరుగుతున్నారు, చక్కగా క్లాసులు చెప్పగలుగుతున్నారు. మరి దైవత్వ మానవులు ఆ విధంగా ప్రవర్తిస్తూ ఉంటారు. కర్మలు ఉన్నప్పుడు  వస్తూ ఉంటాయి. ఎవరి జీవితంలో అయినా మీ కోసం మీరు బ్రతుకుతున్నప్పుడు కర్మ దీర్ఘకాలం ఉంటుంది. ప్రజల కోసం బ్రతుకుతున్నప్పుడు కర్మకి ఆయుష్యు తగ్గుతుంది. అంటే కొద్ది కాలమే ఉంటుంది. కానీ కర్మ మాత్రం వదిలి పోదు.

మరి మీరు ఒక ఖనిజంగా, శిలగా వచ్చి ఏమీ సాధించరు, వృక్షంగా వచ్చి కొద్దిగా ప్రజలకు ఉపయోగపడతారు, జంతువుగా వచ్చి ఇంకొంచెం ఉపయోగపడతారు కానీ దైవత్వానికి దగ్గర అవ్వలేరు. మానవుడికి బుద్ధి ఉంది

కాబట్టి ఆ బుద్ధిని ఉపయోగించి గురువు ద్వారా, శాస్త్రాల ద్వారా, అన్నీ అధ్యయనం చేసి తన స్వస్వరూపాన్ని తెలుసుకోగలరు. మరి ఆ బుద్ధిని వినాశనం చేస్తే తాను ఏనాటికైనా జీవుడిగానే ఉండగలడు కానీ దేవుడిగా ఎదగలేడు. అందుకే మానవ జన్మ శ్రేష్టము అంటారు.

ప్రకృతి బుద్ధి అనే వరం మానవుడికి మాత్రమే ఇచ్చింది. ఏ జీవికి బుద్ధి లేదు. అందుకే మానవుడి కంటే ఇవన్నీ తక్కువ శక్తి కలవి. అవీ ఆత్మ స్వరూపాలే కానీ వాటికి బుద్ధి లేక కొన్ని వ్యక్తం చేయలేవు. కొన్ని అనుభూతులు పొందలేవు. ఇప్పుడు వృక్షానికి ఏ అనుభూతి తెలియదు. జంతువులకి అనుభూతి ఉంటుంది కానీ మరి వ్యక్తం చేయలేవు. మానవుడికి అనుభూతిని గ్రహించగలిగే మనసు ఉంది, వ్యక్తం చేసే బుద్ధి ఉంది కాబట్టే మరి సాధన చేసి మనసుతో గ్రహిస్తూ, బుద్ధితో వ్యక్తం చేస్తూ, ఒక మానవుడు మహాత్ముడిగా, మాధవుడిగా ఎదగగలడు. ముందు సాధన ద్వారా తన స్వస్వరూపం తెలుసుకోవాలి అంటే నేను ఆత్మని అని తెలుసుకువాలి.

మానవుల అనుభూతి, అనుభవం బుద్ధిలో ముందు నిక్షిప్తమై ఉంటుంది. బుద్ధిని ఉపయోగించే మానవుడు మహాత్ముడు కాగలడు. బుద్ధిని నాశనం చేసుకుని పశువులా అందరిని కష్టపెట్టి దిగజారకూడదు. అందుకే ఎప్పుడు కూడా  తప్పు చేయకుండా ఉండాలి, బుద్ధి లేదా అని అనిపించు కోకూడదు.

బుద్ధిని ఉపయోగించే వాడు సరిగ్గా ప్రవర్తిస్తాడు, బుద్ధిని ఉపయోగించుకోకుండా దుర్వినియోగం చేసినవాడు సరికాని ప్రవర్తన ప్రవర్తిస్తూ ఉంటాడు. అందుకే మానవుడు ఈ సృష్టిలో అతి గొప్ప జీవి. మానవ జన్మే దైవాన్ని తెలుసుకునే ఏకైక జన్మ. అందుకే మీరు ఎప్పుడూ ఏదో ఒకటి తెలుసుకుంటూ ఉండాలి.

మిమ్మల్ని చాలా మంది అడుగుతుంటారు. అన్నీ ఆత్మ స్వరూపాలే

కదా! మరి రాళ్ళల్లో కూడా దైవం ఉంది అన్నారు కదా! మరి రాళ్ళను ఎందుకు పూజించకూడదని? అడుగుతుంటారు. మరి కారణాలు తెలుసుకుంటే రాళ్ళల్లో చాలా తక్కువ చైతన్యం ఉంది, అన్నిటికంటే మానవుడికే ఎక్కువ చైతన్యం ఉంది. కనుక రాళ్ళలో దైవాన్ని చూడటం కాదు, తనలోని దైవం సృష్టి అంతా ఉన్నాడని తెలుసుకోగలగాలి. తెలుసుకుని మానవుడు తనలోని శక్తిని పెంచుకునే ప్రయత్నం చేయాలి. అంతేకానీ అత్యంత అల్పమైన చైతన్యశక్తి వున్న వాటిని పట్టుకొని నాకు శక్తి ఇవ్వు అంటే, శక్తే లేని రాళ్ళు అతి శక్తివంతుడైన మానవుడికి ఏమి ఇవ్వగలవు?

ఇది ఆలోచించినప్పుడు అందరూ కూడా ధ్యానసాధన చేస్తారు. ఎందుకంటే సాధన చేయగలిగే శక్తి మానవుడికి వుంది. బుద్ధిని ఉపయోగిస్తే తెలుసుకోగలడు, బుద్ధిని ఉపయోగించకపోతే నా వల్ల కాదు అనుకుంటాడు. ఒక మానవుడు తెలుసుకున్నది మొత్తం మానవజాతి తెలుసుకోగలదు. ఇది అర్థం చేసుకుంటే ప్రతి ఒక్కరికి దైవం కాగలిగే అర్హత ఉంది. సృష్టిలో 84 లక్షల జీవరాసులలో మానవుడికి ఒక్కడికే ఆ అర్హత ఉంది అని గ్రహించిన రోజున ప్రతి వాళ్ళు ధ్యానం లోకి రాగలరు, దైవం కాగలరు, కావాలి కూడా!

ఇన్ని విషయాలు తెలుసుకోకపోతే ఎదగలేరు, ఏ మూలో సందేహాలు ఉంటూనే ఉంటాయి. అందుకే ప్రతి విషయం తెలుసుకోవాలి. చాలామంది అడుగుతుంటారు ఎన్నాళ్ళు వింటారు మీరు అని? ఆత్మ దర్శనం కలిగిన రోజున ఈ సృష్టిలో మీరు తెలుసుకోవాల్సినవన్నీ పూర్తయినట్టే! అప్పటివరకు వింటూనే ఉండాలి, అంతవరకు తెలుసుకుంటూనే ఉండాలి. ధ్యాన సాధన చేస్తూనే ఉండాలి, మీ అన్వేషణ నిరంతరము కొనసాగుతూనే ఉండాలి.

# శూద్రత్వం-విప్రత్వం-బ్రాహ్మణత్వం

ప్రస్తుతం ప్రపంచమంతా ఏ కులంలో పుడితే అదే మా కులం అని చెప్పుకుంటూ ఉన్నారు. కానీ భగవద్గీత ప్రకారం కృష్ణ భగవానుడు గుణాలను బట్టి వర్ణాలని ఏర్పరచడం జరిగింది.

**శ్లో॥ చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మవిభాగశః ।**
**తస్య కర్తారమపి మాం విద్ధ్యకర్తారమవ్యయమ్ ॥ (భ.గీ.4- 13)**

తా:- బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర అనే నాలుగు వర్ణాల సముదాయం, గుణ కర్మల విభాగాన్ని అనుసరించి నా చేత సృష్టింపబడినవి. ఈ రకమైన సృష్టి రచనకు కర్త నేను అయినప్పటికీ, నాశరహితమైన నన్ను అకర్తగానే తెలుసుకో!

అంటే నాలుగు వర్ణాలని గుణాలను బట్టి విభజించాను అని చెప్పాడు.

1) జ్ఞానం వున్న వాడిని బ్రాహ్మణుడని.

2) ధైర్యం వుండే వాడిని క్షత్రియుడని.

3) సంతృప్తి వున్న వాళ్ళని వైశ్యులని.

4) మిగతావారిని శూద్రులని విభజించడం జరిగింది.

ప్రస్తుతం వర్ణాల వ్యవస్థ పోయి, కులాల వ్యవస్థ వచ్చింది, కులాలలోకి తీసుకొచ్చారు. బ్రాహ్మణ కులంలో పుడితే బ్రాహ్మణుడని, వైశ్య కులంలో పుడితే వైశ్యుడని, క్షత్రియ కులంలో పుడితే క్షత్రియుడని, శూద్రుల కులంలో పుడితే శూద్రుడు అని కులాలని తీసుకొని వచ్చారు. మీరు కూడా ఆత్మజ్ఞానం పొందే వరకు ఆ అభిప్రాయంతోటే వుంటారు.

కానీ ఆత్మజ్ఞానం పొందినప్పుడు భగవంతుని దృష్టిలో కులాల కంటే గుణాలకే ప్రాముఖ్యం ఉంటుందనే విషయం తెలుసుకుంటారు. భగవంతుడు పనులను బట్టి, గుణాలను బట్టి విభజిస్తే, లోకంలో కులాలుగా మార్చుకుని

ఒకళ్ళ మీద ఒకళ్ళు బేదాభిప్రాయాలు పెంచుకుంటున్నారు.

కానీ ప్రస్తుతం మానవుల గుణాలను బట్టి, వారి లక్షణాలను బట్టి మూడు రకాలుగా విభజించారు.

1) శూద్రత్వం, 2) విప్రత్వం, 3) బ్రాహ్మణత్వం.

**1) శూద్రత్వం:-**

వీళ్ళు ఎక్కువ తమోగుణంలో ఉంటారు, వీళ్ళు శుచి, శుభ్రత పాటించడం తక్కువ, అశ్రద్ధ ఎక్కువ.

మన పూర్వీకులు  శుచి, శుభ్రత లేని చోట లక్ష్మీదేవి కొలువై ఉండదు అని చెప్పేవారు.  మరి భగవద్గీతలో కూడా కృష్ణ భగవానుడు...

**శ్లో॥ అనపేక్ష శుచిర్దక్ష ఊదాసీనో గతవ్యథః ॥**
**సర్వారంభ పరిత్యాగీ యో మద్భక్త స్స మే ప్రియహః॥ (భ.గీ.12.16)**

తా:- కోరికలు లేని వాడు, అంతర్‌శుద్ధి కలవాడు, వివేకవంతుడు, దేనియందు ఆసక్తి లేనివాడు, దుఃఖించని వాడు, సమస్త కార్యాలు పరిత్యజించిన వాడు నా యందు అంటే ఆత్మ యందు భక్తి కలవాడు ఎవడు కలడో! వాడు నాకు ఇష్టుడు.

అంటే దేని మీదా ఆపేక్ష లేనివాడు, శుచిగా, శుభ్రంగా ఉండేవాడు నాకు ఇష్టలు అన్నారు. శుచి అంటే స్నానపానాదులు చేసి శరీరాన్ని శుచిగా ఉంచుకోవడమే కాదు, ప్రతి పని శుచిగా, శుభ్రతగా చేయాలి. అందుకే శుభ్రంగా ఉంచుకోవడం అన్నది బాహ్య శుచి అయితే శుచి అన్నది అంతర్ శుచిలోకి వస్తుంది. బాహ్య శుచి అంటే స్నానం చేయడమే. మరి అంతర్ శుచి అంటే మనసుని, బుద్ధిని, చిత్తాన్ని ఏ కల్మషాలు లేకుండా ధ్యానం ద్వారా శుభ్రంగా ఉంచుకోవాలి.

మరి పూర్వం వంట చేయాలన్నా, ఏ పని చేయాలన్నా మడి అనే పేరుతో శుచిని, శుభ్రతని పాటిస్తూ ఉండేవారు. వంటపోయ్యి దగ్గరికి వెళ్లాలంటే

స్నానం చేయకుండా వెళ్లేవారు కాదు. ఇప్పటికీ మనం చాలా మందిని చూస్తూ ఉంటాం. కాని ఇప్పటి వాళ్ళు వంట చేస్తున్నప్పుడు అది మంటలా భావిస్తున్నారు. మరి ఆ శుచి ఎందుకు అంటే? పూర్వం వాళ్ళకి తెలిసినా, తెలియకపోయినా అన్నిటిలోని దైవత్వాన్ని చూసి అది శుభ్రంగా ఉండాలనుకునేవారు.

పొయ్యి వెలిగించేటప్పుడు అగ్నిదేవుడికి దణ్ణం పెట్టుకొని వంట చేసేవారు. మరి ఇప్పుడు తెలివితేటలు మితిమీరి, పూర్ణమైన జ్ఞానం లేక ఇది అవసరం లేదు అనుకుంటూ, ప్రతీదీ అక్కర్లేదు అనుకుంటూ, శుచీ, శుభ్రత లేకుండా వేషం బాగానే వేస్తున్నారు కానీ భావం మాత్రం అశుభ్రత తోటే ఉంటుంది. వీళ్ళంతా తమోగుణ ప్రధానులే. చాలామంది ఇప్పుడు వంట చేసి స్నానం చేస్తారు.

కానీ మీరు స్నానం చేసి వంట చేసిన రుచికి, స్నానం చేయకుండా వంట చేసిన రుచికి చాలా తేడా ఉంటుంది. మరి ఆ విధంగా శుచిని పాటించకుండా ఉండేవాళ్ళు భగవంతుడికి ఇష్టులే కాదట. కానీ తమోగుణం ప్రధానంగా ఉన్నవాళ్ళు. ఈ శూద్రత్వం ఉన్నవాళ్ళు ఈ శుచి శుభ్రత పాటించరు. మరి వీళ్ళకి కోరికలు కూడా ఎక్కువే ఉంటాయి.

ఎందుకంటే వీళ్ళకి అంతర్ దృష్టి, ఆత్మ దృష్టి  ఉండదు కాబట్టి బాహ్య ప్రపంచాన్ని చూస్తూ అలా ఉంటే బాగుంటుంది అని ఎక్కువ కోరికల్ని పెంచుకుంటారు. అది శారీరక కోరికలు అవ్వనివ్వండి, మానసిక కోరికలు అవ్వనివ్వండి. ఎవరికైతే కోరికలు ఎంత ఎక్కువగా ఉంటాయో వారు భగవంతుడికి అంత దూరంగా ఉంటారు. గమనిస్తే కోరికలన్నీ కూడా ప్రాపంచికానివే. ప్రాపంచిక కోరికలు ఎక్కువగా ఉన్నాయి అంటే వీళ్ళు ఖచ్చితంగా తమోగుణంలో ఉన్నట్టే.

కొంతమంది వాళ్ళ కోరిక తీరడం కోసం ఎదుటి వాళ్ళని బాధ పెడుతూ ఉంటారు, కష్టపెడుతూ ఉంటారు, నీచమైన పనులు చేయడానికి

కూడా దిగజారిపోతూ ఉంటారు. ఎదుటివాడిని చంపైన నా కోరిక తీర్చుకోవాలి అనే అంత నీచంగా ప్రవర్తించేవాళ్ళని ఇప్పుడు భూమిమీద మనం చాలా మందిని చూస్తున్నాం. తనకి అడ్డైన వాడిని వేసేయడం, తన మాట వినని వాళ్ళని హింసించడం ఈ విధంగా చాలా చూస్తున్నాం.

మరి ఇలాంటి వాళ్ళకి సత్యము, ధర్మము తెలియదు, దానం అసలే ఉండదు, స్వార్థం కోసం బ్రతికే వీళ్ళకి త్యాగబుద్ధి కూడా ఉండదు. ఈ లక్షణాలు ఉన్నవాడికి శూద్రత్వం ఉంది అంటారు. అంటే వీడు బ్రాహ్మణ కులంలో పుట్టినా, ఎంత గొప్ప కులంలో పుట్టినా, హింసతో కూడిన ప్రవృత్తి ఉన్న మూలాన ఇలాంటి వాడిని శూద్రుడే అంటారు అని మహాత్ములు చెప్పడం జరిగింది.

ఎందుకు ఈ జాగ్రత్తలన్నీ చెప్తారంటే భగవంతుడికి దగ్గర చేసేది సాత్వికం, శుద్ధ సాత్వికం కాబట్టి తమోగుణం ఉండకూడదు, ఈ లక్షణాలు ఉండకూడదు. అందులోకి సాధన చేసేవాళ్ళు ఇంకా జాగ్రత్తగా గుణాలను మార్చుకుంటూ ఉండాలనే ఇలాంటివన్నీ చెప్పడం జరిగింది. అందరూ ఈ శూద్రత్వాన్ని వదులుకోవాలి. గొప్ప కులంలో పుట్టి మేము గొప్పవాళ్ళము అనుకోవడం కాదు, ఆ గొప్ప కులంలో పుట్టినా గొప్ప కులం యొక్క లక్షణాలు ఉంటేనే గొప్పవాళ్ళు. ఎంత గొప్ప కులంలో పుట్టినా ఇటువంటి లక్షణాలు ఉంటే వాళ్ళు శూద్రత్వం ఉన్నవాళ్లే అని చెప్పడం జరిగింది.

**2) విప్రత్వం:-**

విప్రత్వం అంటే వీళ్ళకి దైవభక్తి చాలా ఎక్కువగానే ఉంటుంది. వీళ్ళు శాస్త్రాలు చదువుతూ, అధ్యయనం చేస్తూ ఉంటారు, ఎన్నో నేర్చుకుంటూ ఉంటారు. అవి నేర్చుకుని, చదువుతున్నప్పుడు వాళ్ళకి చాలా ఆనందంగా ఉంటుంది. ప్రక్కవాడి గురించి కొంతైనా ఆలోచిస్తారు, దాన ధర్మాలు చేస్తారు, ఊరికి మంచి చేయాలని చూస్తూ ఉంటారు.

ఇక్కడ మనం గమనిస్తే వీళ్ళకి సత్వగుణం వచ్చి కొంచెం మంచి చేయాలనే ఆలోచనతో అందరికీ శారీరిక సేవలు చేస్తూ ఉంటారు. వాళ్ళకి అంతవరకే తెలుసు. ఎందుకంటే శాస్త్రాల్లో దానం, నిష్కామ కర్మ చెయ్యాలని చెప్తారు. గుళ్ళల్లో కూడా భగవంతుడి ప్రీత్యర్థం అని చదువుతూ ఉంటారు. అంటే భగవంతుడికి నచ్చే గుణం దాన గుణం అని. దాన గుణం ఉంటేనే భగవంతుడికి ఇష్టులు అవుతారు అని వీళ్ళు కొంతవరకు ప్రయత్నిస్తూ ఉంటారు.

వీళ్ళది హింసా ప్రవృత్తి కాదు, ఎందుకంటే సత్వగుణంలోకి వచ్చాక హింసకు దూరంగా ఉంటారు. వీళ్ళు ఎలా ఉంటారంటే? చేతనైతే సహాయం చేస్తారు, చేయలేకపోతే నోరు మూసుకుని ఊరుకుంటారు తప్పించి ఎదుటి వాడికి నష్టం కలిగించరు.

ఇక్కడ వీళ్ళకి ధర్మం తెలుస్తూ ఉంటుంది. గొప్ప గొప్ప శాస్త్రాలు కానీ, భగవద్గీత కానీ చదివిన ప్రతి వాళ్ళకి ధర్మం కొంతైనా అర్థమవుతుంది. ఆ ధర్మం అర్థమైనప్పుడు ఎదుటి వాళ్ళని హింసించరు. మరి ఈ విధంగా వీళ్ళు విప్రత్వంలో ఉంటారు. మరి వీళ్ళు తక్కువ కులంలో పుట్టినా విప్రులే. అంటే మంచి గుణాలు ఉంటే వాళ్ళు విప్రులే. మనం ప్రస్తుతం ఎవరినైతే బ్రాహ్మణులు అని చెప్పుకుంటున్నామో, వాళ్లు బ్రాహ్మణ కులంలో పుట్టినా కూడా విప్రులే.

**3) బ్రాహ్మణత్వం:-**

వీళ్ళు సకల శాస్త్రాలు అధ్యయనం చేస్తారు. ఉపనిషత్తులు, వేదాలు, శాస్త్రాలు చదవనంతవరకు ద్వైతంలో ఉంటారు. అవి ఎప్పుడైతే చదువుతూ ఉంటారో! అర్థం చేసుకుంటారో! అప్పుడు అద్వైతంలోకి వస్తారు. అంటే ఎప్పుడైతే ఉపనిషత్తులు చదువుతారో ఈ జీవులన్నీ కూడా పరమాత్మ యొక్క స్వరూపాలే అని తెలుసు కుంటారు. భగవద్గీతలో అహమాత్మా గుడాకేశా అని చదివినప్పుడు భగవంతుడు అన్ని జీవులలోని ఆత్మగా ఉన్నాడు అని తెలుసుకుంటారు.

ఇది చదివితే ఆనందపడేది విప్రత్వం అయితే. ఒక సద్గురువు జీవితంలోకి వచ్చినప్పుడు దాని అంతరర్థాలు బోధపడతాయి. ఇలాంటి వాళ్ళ జీవితంలోకి సద్గురువులే వస్తారు. ఆ సద్గురువుల వల్లే వీళ్ళ జ్ఞానమంతా నేర్చుకుంటారు. అప్పటినుంచి నేను చేస్తున్నాను అనే భావం పోయి భగవంతుడు నా చేత చేయిస్తున్నాడు అనే భావంలోకి వస్తారు.

ఇది పూర్వజన్మ సుకృతం, నేను గత జన్మలో చేసిన మంచి పనుల వల్లే భగవంతుడు ఈ రోజు నన్ను ఇంకా ప్రోత్సహిస్తున్నాడు, చేయడానికి అవకాశం ఇస్తున్నాడు అని అనుకుంటూ ఈ బ్రాహ్మణత్వంలోనే సాధన, జ్ఞానం ఇవన్నీ నేర్చుకోవడానికి ఇష్టపడతారు. కొంతమంది చూడండి మంచిగా ఉంటారు కానీ సాధనలోకి రాలేరు. అహం బ్రహ్మోస్మి, తత్త్వమసి అని తెలుసు కుంటారు కానీ ధ్యాన సాధన చేయరు.

వాళ్ళు మంచి పనులు చేస్తున్నాం కదా అని తృప్తిగా దానధర్మాలు చేస్తూ ఉంటారు. కానీ బ్రహ్మాన్ని తెలుసుకున్నవాడు, బ్రహ్మము కోసం పరితపించేవాడే, బ్రహ్మము కోసం ప్రయత్నించేవాడే బ్రాహ్మణుడు. మరి ఆ భగవంతుని చేరడానికే ఈ ధ్యానం అని భగవద్గీతలో కూడా చెప్పడం జరిగింది. ఎప్పుడైతే వీళ్ళు అందరూ ఆత్మలు అని తెలుసుకున్నారో ఎవ్వరిని హింస పెట్టరు. అహింసలో జీవిస్తారు.

ఇప్పుడు చూడండి మొదటి రకం వాళ్ళకి అంటే శూద్రత్వంలో ఉన్న వాళ్ళకి దైవం మీద భయము, భక్తి ఉండదు. అందుకే హింసలో జీవిస్తారు. విప్రత్వంలో ఉన్న వాళ్ళకి భగవంతుడు ఉన్నాడు అని భక్తిగా ఉంటారు కాబట్టి, హింస చేయడం పాపము అని తెలుసు కాబట్టి వీళ్ళు అహింసలో జీవిస్తారు. మరి బ్రాహ్మణత్వంలో ఉన్నవాళ్ళు అందరూ ఆత్మ స్వరూపులే అని తెలుసు కున్నారు కాబట్టి సృష్టిలో ఏ జీవిని హింస చేయకూడదు అనే పెద్ద మనసుతో వాళ్ళు జీవిస్తూ ఉంటారు. గురువుని, పెద్దల్ని, మహాత్ముల్ని గౌరవిస్తారు. నాకు

అన్నీ తెలుసు అనే అహంకారం లేకుండా ప్రతి దాని నుంచి, ప్రతి వాళ్ళ నుంచి  నేర్చుకోవడానికి ప్రయత్నిస్తారు.

మరి దత్తాత్రేయులవారు సృష్టిలో 24మంది ప్రకృతి జీవులనుంచి ఎన్నో నేర్చుకుని తాను ఒక గొప్ప బ్రహ్మజ్ఞానిగా మారాడు. అలాంటి వాళ్ళు ఎప్పుడూ కూడా శాంతంగా, నిశ్చింతగా బ్రహ్మ తేజస్సుతో వెలిగిపోతూ ఉంటారు.

మరి తక్కువ కులంలో పుట్టినా, శూద్ర కులంలో పుట్టినా ఎవరైతే ఆత్మజ్ఞానం, బ్రహ్మజ్ఞానం నేర్చుకుంటారో వాళ్ళు బ్రహ్మర్షులే అవుతారు. బ్రాహ్మణత్వం పొందిన ప్రతివాళ్ళు బ్రహ్మర్షులు అవుతారు. మరి మీరు చూస్తే విశ్వామిత్రుడు క్షత్రియ కులంలో పుట్టాడు. కానీ ధ్యానం చేసి, జ్ఞానం పొంది, బ్రహ్మత్వాన్ని పొంది బ్రహ్మర్షి అయ్యాడు. మరి చేపలు పట్టుకునే కులంలో పుట్టిన మత్స్యగంధికి పుట్టిన వ్యాస భగవానుడు బ్రహ్మర్షి అయ్యి, అంత గొప్ప బ్రహ్మజ్ఞానాన్ని ప్రపంచానికి అందించాడు. అలాగే రత్నాకరుడు ఒక వేటగాడు. ఆయన నారదుని వల్ల ఆత్మజ్ఞానం అంతా తెలుసుకొని ఆయన కూడా గొప్ప మహాకావ్యాన్ని వ్రాసి ప్రపంచానికి అందించాడు.

అంటే తక్కువ కులంలో పుట్టినా పరమాత్మ మీద ఆసక్తితో సాధన చేస్తూ ఆత్మజ్ఞానం, బ్రహ్మజ్ఞానం తెలుసుకుంటే బ్రాహ్మణత్వం పొంది బ్రహ్మర్షిగా ఎదగొచ్చు. అలాగే ఎవరికైతే సాధన వైపు మనసు వెళ్ళిందో వాళ్ళంతా బ్రాహ్మణులే అని శంకరాచార్యులు చెప్పడం జరిగింది. మరి ఇప్పుడు  శూద్రత్వం తగ్గాలి, బ్రాహ్మణత్వం పెరగాలి.

విప్రత్వంలో ఉన్నవాళ్ళు చదువుతారు, భక్తిని పెంచుకుంటారు, కానీ వాళ్ళు అందరికీ డబ్బు పరంగా సహాయం చేస్తారు కానీ వాళ్ళకే లేని బ్రహ్మజ్ఞానం ప్రక్కవాడికి నేర్పలేరు. ఇప్పుడు యజ్ఞయాగాలు, హోమాలు చేస్తే గొప్ప అని అనుకుంటూ చేస్తారు. కానీ పుణ్య కర్మలు, యజ్ఞ కర్మలు మోక్షానికి

తీసుకువెళ్ళవు. వేద వేదాంగాలు చదివితే సత్యం బోధపడుతుంది కానీ వాళ్ళు సత్యంలో జీవించలేరు. అందుకే విప్రత్వం నుంచి ఈ బ్రాహ్మణత్వంలోకి రావాలి.

విప్రత్వంలో ముందు అన్నీ చదువుతారు, తరువాత వాళ్ళకి భగవంతుడిని తెలుసుకోవాలి అనే తపన వచ్చిప్పుడు ఆ భగవంతుడే ఒక గురువు రూపంలో వాళ్ళ దగ్గరికి వచ్చి భగవంతుడు ఎవరో చెప్తూ ఉంటాడు. అంతవరకు విగ్రహంలో దేవుడిని చూసిన వారు, ఆత్మే దైవం అని తెలిసినప్పుడు పూజలు మానేసి ధ్యానం చేసి, జ్ఞానం పొంది బ్రాహ్మణత్వంలోకి వస్తారు.

చాలామంది ఆత్మే దైవం అని చెప్పినా నమ్మరు. మరి కొద్దిమందికి మాత్రమే నమ్మకం కుదురుతుందంటే వాళ్ళకి గత జన్మ సంస్కారాలు, వాసనలు పోయాయి, చిత్తం శుద్ధి అయ్యింది. గత జన్మ వాసనలు పోకపోతే ప్రాపంచిక కోరికలు ఉండి గురువు చెప్పినా వాళ్ళకి నమ్మకం ఉండదు. నమ్మకం లేక, పూజలు మానడానికి ధైర్యం లేక చాలామంది ఇంకా పూజలు చేస్తూనే వున్నారు.

సత్యాన్ని చెప్తున్నప్పుడు భయపడుతున్నామంటే ఇంకా మనసుకు దాసులు అవుతున్నారు అని అర్థం చేసుకోవాలి. ఈ బ్రహ్మజ్ఞానం పొందితే అందరిలోనూ ఆ పరబ్రహ్మ స్వరూపమే ఆత్మగా ఉంది అని తెలుసుకుని అందరిని ప్రేమించగలుగుతారు, గౌరవించ గలుగుతారు.

సర్వజీవుల హితవు కోరితే సర్వేశ్వరుడు సంతోషిస్తాడని మనకి తెలియాలి. అంటే సర్వజీవులు ఆత్మ స్వరూపులే అని అనుభవ పూర్వకంగా ఏనాడైతే తెలుసుకుంటారో అప్పుడే సర్వజీవుల హితవు కోరతారు. దాన్నే బుద్ధుడు విశ్వ ప్రేమ అని చెప్తూ ఉంటాడు. విశ్వ ప్రేమ లేని వాళ్ళు విశ్వాన్ని కాపాడలేరు.

కాపాడటం అంటే యుద్ధంలో శత్రువులని ఎదిరించడం కాదు. హింస నుంచి జనాన్ని తప్పించి అహింసలో ఉంచాలి అంటే అవి నాకోసమే పుట్టాయని హింసా మార్గంలో ఉన్న జనానికి అది తప్పు, అన్నీ ఆత్మ స్వరూపులే అని అహింసలో జీవించేటట్టు చేయాలి. ఈరోజు పత్రిగారు భూమిమీదకు

వచ్చి మాంసం తినడం ఎంత తప్పో చెప్పబట్టే అందరూ ధ్యానం నేర్పుతూ, సాటి జీవులను చంపకండి అని అహింసా మార్గంలోకి వాళ్ళని తీసుకు రావడానికి ప్రయత్నించారు.

నాడు బుద్ధుడు, మలయాళ స్వామి లాంటి వారు ఎంత తీవ్రంగా కృషి చేశారో నేడు పత్రీజీ కూడా అంత తీవ్రంగా కృషి చేసి అందరిని సాత్వికంలోకి తీసుకు వచ్చారు.

చాలామంది ధ్యానంలోకి వస్తారు కానీ ఏదో కారణంతో వెనక్కి వెళ్ళిపోతారు. భగవంతుడు కూడా ప్రకృతి ద్వారా ఎన్నో పరీక్షలు పెడతాడు. అంటే మనం అనుకున్నవి సాధించలేకపోయామని, ఏ పురోగతి లేదు అనుకుంటూ నేను ఎదిగానో? లేదో? నాకు తెలియట్లేదండి అంటారు. మనం అవన్నీ ప్రక్కన పెట్టి ఏనాడైతే గురువు వచ్చాడో ఆరోజు నుంచి ధ్యానం చేయడం నా కర్తవ్యం, భగవంతుడిని తెలుసుకోవడమే మానవ జన్మ కర్తవ్యం అని చేసుకుంటూ పోవాలి.

సాధన చేస్తున్నా నువ్వు ఆత్మవని తెలియట్లేదంటే మధ్యలో ఉన్న మనసు మురికిగా ఉంది. ఆ మురికిని పోగొట్టాలి, శుద్ధత్వంలో ఉంచాలంటే ఎక్కడ మురికవుతుందో విచారణ చేయ్యాలి. మనసు బంధం వల్ల మురికి అవుతుందా? స్వార్థం వల్ల మురికవుతుందా? లేదు నాలో త్యాగ బుద్ధి లేదు దాని వల్ల మురికవుతుందా? లేకపోతే నేను గురువుగారు చెప్పినట్టు సేవా మార్గంలో లేను కాబట్టి నా మనసు మురికవుతుందా? అని ఎప్పటికప్పుడు విచారణ చేసుకోవాలి.

నేను ఇంకా ఆత్మ దర్శనం పొందలేకపోతున్నాను, ఆనందం పొందలేకపోతున్నాను అంటే గురువు చెప్పిన సాధనలో, గురువు చెప్పిన జ్ఞానంలోనూ తప్పు లేదు. నా ఆచరణలోనే తప్పు ఉంది అని తెలుసుకోవాలి. మరి ఆచరణ సరిగ్గా ఉంటే హింసని వదిలి శ్వాసని పట్టుకుంటే, సరైన జ్ఞానం

పొందితే, బ్రాహ్మణత్వం పొంది బ్రహ్మర్షిగా భూమిమీద ఎదుగుతావు.

గురువు ఏ ఆశయంతో భూమిమీదకు వచ్చాడో, ఏ ప్రయత్నం చేశాడో శిష్యుడు కూడా అదే ఆశయంతో నిలబడినప్పుడే గురువు మెచ్చిన శిష్యుడు అవుతాడు. మరి అలా ఉండాలంటే ధ్యాన సాధన చెయ్యాలి, జ్ఞానం పెంచుకోవాలి, విశ్వ ప్రేమ ఉండాలి. మరి బ్రాహ్మణత్వమే మీ జీవిత లక్ష్యం, బ్రాహ్మణత్వం అలవరుచుకుంటే బ్రహ్మర్షులే అవుతారు.

మరి ఈ విధంగా తెలుసుకుంటూ శూద్రత్వంలో పుట్టి బ్రాహ్మణత్వంతో బ్రహ్మర్షిగా చనిపోగలగాలి. ఈ మధ్య జీవితం అంతా కూడా లోక కళ్యాణం కోసం పాటుపడాలి, అంటే జ్ఞానం పొందాక ఊరికే కూర్చోవడం కాదు అది 10 మందికి పంచగలగాలి. మీ ఆశయాలను బట్టే మీకు అవకాశాలు వస్తాయి. మీకు ఆశయమే లేకపోతే అవకాశాలు ఎక్కడి నుంచి వస్తాయి?

ముందు గురువు చెప్పిన మార్గంలో నడవాలని, గురువు చెప్పిన పనులు చేయాలని, విశ్వ కళ్యాణం కోసం పాటు పడాలని, మనకు ఆశయం ఉండాలి. గురువు చెప్పిన మాట వింటే జ్ఞానం వస్తుంది, దానితో పాటు విశ్వ కళ్యాణానికి పాటు పడడం భగవంతుడు మెచ్చే పని. అది తెలుసుకున్న రోజు అందరూ నేర్చుకుని అందరికీ నేర్పిస్తూనే ఉంటారు.

# జీవితంలో విజయం సాధించాలంటే?

ఈ భూమ్మీద జీవిస్తున్న ప్రతి వాళ్ళు ప్రాపంచిక జీవితంలోనైనా, ఆధ్యాత్మిక జీవితంలోనైనా  ప్రతిదానిలోను సక్సెస్ కావాలి అనుకుంటారు. అంటే అన్నింటిలోను సఫలత లేదా విజయం సాధించాలి అనుకుంటారు.

మీకు వున్న శక్తికి చిన్న చిన్న కోరికలయితే తీర్చుకోవచ్చు. కానీ పెద్ద పెద్దవి ఎందుకు తీర్చుకోలేకపోతున్నారు అన్నది ఒక్కసారి విచారణ చేసుకుంటే మొదటి లోపం నేను దేహం అని అనుకోవడం. నేను దేహం అనుకోగానే ముందు అహంకారం వస్తుంది, తర్వాత ఈ జగత్తు పైన వ్యామోహం కలుగుతుంది, అంటే చూసినవన్నీ కావాలి అనే వ్యామోహం కలుగుతుంది.

గమనిస్తే జ్ఞానులు మాత్రమే చూసినవన్నీ కావాలి అనుకోరు, కానీ ప్రతి వాళ్ళు చూసినవన్నీ కావాలి అనుకుంటూ విషయవాంఛలకు లోనవుతున్నారు. ఒక్కొక్కళ్ళు ఒకొక్క రకమైన కోరిక పెంచుకుని అది తీరకపోతే భాధ పడతారు. అది సంసారంలో అయినా, వ్యాపారంలో అయినా, ఉద్యోగాల్లో అయినా అనుకున్నవి జరగాలని విపరీతమైన ఆశ పెట్టుకుంటారు. ఫెయిల్యూర్ అయితే నిరుత్సాహపడి డిప్రెషన్లోకి వెళ్ళిపోతారు, అనారోగ్యం తెచ్చుకుంటున్నారు.

గమనిస్తే జ్ఞానులైన వారు అందరికంటే హాయిగా బ్రతుకుతున్నారు అనే విషయం  అర్థమవుతుంది. ప్రస్తుతం ఎవరిని చూసినా  ఏదో ఒక బాధ, ఏదో ఒక దుఃఖం, అనారోగ్యంతో బాధ పడుతున్నారు. కారణం వారిలో విశ్వశక్తి లోపించడమే.

ఎవరికైనా సమస్యలు వస్తాయి. సమస్యల వల్ల విపరీతమైన ఆలోచనలు చేయడం వల్ల మానసికంగా బలహీనులై అనారోగ్యాల పాలవుతారు.

సమస్తమైన అనారోగ్యాలకి భావోద్వేగాలే కారణం అని ఖచ్చితంగా చెప్పొచ్చు.

ఇప్పుడు భూమిమీద ప్రతీ వాళ్ళకి స్వార్థం పెరిగింది. నేను సుఖపడాలి, నా భార్య సుఖపడాలి, నా భర్త సుఖపడాలి, నా పిల్లలు సుఖపడాలి, అనే స్వార్థంతో ఎన్నో చేయకూడని పనులు చేస్తూ, ఎన్నో కోరకూడని కోరికలు కోరుతూ, ఆశకి అంతు లేక, ఆ ఆశలు తీర్చుకునే శక్తి లేక, అనారోగ్యాలకి లోనౌతున్నారు. ఆ ప్రాణశక్తిని కోల్పోవడం వల్ల వాళ్ళకి సక్సెస్ రావట్లేదు.

ఉదాహరణకి కొంతమంది ఫస్ట్ క్లాస్ రావాలని రాత్రీ పగలు చదివినా ఒక్కొక్కసారి రాకపోవచ్చు. కానీ కాస్త ధ్యానం చేసి చదువుకుంటే వాళ్ళు ఖచ్చితంగా విజయం సాధిస్తారు. ఎందుకంటే ధ్యానం వల్ల ప్రాణశక్తి తీసుకోవడం వల్ల వాళ్ళకి ఇంద్రియాలు శక్తివంతం అవుతాయి, వారు అనుకున్నది సాధిస్తారు.

మరి ఆ ప్రాణశక్తి లేకుండా ఎన్ని కోరికలు కోరినా ప్రయోజనం లేదు. అందుకే శరీరం, మనసు ఉపయోగించి చేసే చిన్న చిన్న పనుల్లో మాత్రం సక్సెస్ పొందుతారు. కానీ పెద్ద పెద్ద కార్యాలు చేయాలి అనుకుంటే ధ్యానం వల్ల ఆ ప్రాణశక్తి పెరగాలి.

వివేకానందుడిని రామకృష్ణ పరమహంస విదేశాలకు వెళ్లి ఆత్మజ్ఞానం, బోధించమని చెప్పినప్పుడు ఆయన జేబులో చిల్లి గవ్వలేదట. కానీ గురువుగారు చెప్పారంటే అది చేసి తీరాలి, అంతమంది శిష్యులు ఉన్నా నన్నే ఆయన సెలెక్ట్ చేసుకున్నారు అంటే నాకు సమర్థత ఉంది కాబట్టే చేసుకున్నారు, కనుక నేను వెళ్లాలి అని వివేకానందుడు బయలుదేరాడు.

మరి ఆయన దగ్గర జ్ఞానం ఉంది కానీ డబ్బు లేదు. అలా బయలు దేరాక ఏం చేయలేక కన్యాకుమారిలో కొండ మీద ఆయన ధ్యానంలో అలా కూర్చుండిపోయాడట. వివేకానంద రాక్ అని కన్యాకుమారిలో ఇప్పటికీ ఉంది.

వివేకానందుడు జ్ఞానపరంగా ఎదిగినవాడు కాబట్టే గురువు మాటకు

ఎదురు చెప్పకుండా తన ప్రయత్నం తాను చేస్తూ పరమాత్మనే శరణు వేడాడు. వేడుకుంటే ఆయన కళ్ళు తెరిచి చూసేటప్పటికి ఒకామె ఆయన్నే చూస్తూ కూర్చుందట. ఆవిడే సోదరి నివేదిత, ఆవిడ విదేశాల నుంచి వచ్చింది.

భారతదేశంలో ఎంతో మంది ధ్యానం చేస్తూ యోగులుగా ఉన్నారు. మరి ఆ యోగులందరినీ కూడా దర్శించి తెలుసుకోవాలి అని వచ్చింది. మరి ఇలాగే పాల్ బ్రంటన్ కూడా ఒకప్పుడు ఆతృతగా వచ్చాడు. మరి కాగల కార్యం గంధర్వులే తీరుస్తారని ఒక సామెత చెప్తూ ఉంటారు. ఈయన కళ్ళు తెరిచేటప్పటికి నివేదిత ఈయన్నే చూస్తూ కూర్చుంది. ఆమె ఏం చేసిందంటే స్వామి భారతదేశంలో యోగులు కాషాయాలు కట్టుకుంటారంట కదా! మీరు ఎవరు? ఇప్పుడు మీరు ఏం చేస్తున్నారు? మీరు యోగేనా అని అడిగిందట.

అడిగితే అప్పుడు వివేకానందుడు మా గురువుగారు విదేశాలకు వెళ్ళమన్నారు, అక్కడ ఆధ్యాత్మికంగా బోధించమన్నారు, నా చేతిలో డబ్బు లేదు నేను ఎలా వెళ్ళాలి అని ఆ పరమాత్మనే వేడుకుంటున్నాను అని అన్నారు. ఓహో.. అయితే మీకు విదేశాలకి వెళ్లి చెప్పాలనుందా! నేను ఇక్కడ యోగులని వెతుక్కుంటూ వచ్చాను. నేనే తీసుకెళ్తానని ఆవిడ వివేకానందుడిని విదేశాలన్నీ తిప్పి, ఆఖరికి ఆమెకూడా భారతదేశం వచ్చి ఇక్కడే సెటిల్ అయిపోయింది.

మరి ఈ విధంగా మన శక్తి చాలనప్పుడు ధ్యానంలో కూర్చున్నప్పుడు కావలసిన వాళ్ళని పరమాత్మే పంపిస్తాడు. కానీ ప్రాపంచిక జీవితంలో ధ్యానం లేక, ఏదీ సాధించలేకపోతున్నామని దుఃఖపడతారు. అందుకే మహాత్ములు ఏం చెప్తున్నారంటే? సమస్త దుఃఖాలకి కారణం ధ్యానం లేకపోవడమే అని చెప్తారు.

ఎవరి జీవితంలో అయితే ధ్యానం ఉంటుందో వాళ్ళు విజయాన్ని సాధించగలరు. ధ్యానం నీ దగ్గర ఉంటే, శక్తిని నువ్వు పొందితే ఎలాగైనా నువ్వు సఫలతను సాధిస్తావు.

శరీరానికి వైభోగం ఇచ్చే భగవంతుడిని, హాయిగా జీవించడానికి కావలసిన వనరులన్నీ సమకూర్చిన భగవంతుడిని మీర మర్చిపోయారు, మర్చిపోవడం వల్లే ఇన్ని దుఃఖాలు వస్తున్నాయి. నిజంగా మీ తల్లి దండ్రులు ప్రేమిస్తున్నారు, భర్త ప్రేమిస్తున్నాడు, భార్య ప్రేమిస్తుంది, మీ పిల్లలు ప్రేమిస్తున్నారు అనే భ్రాంతిలో బ్రతికేస్తున్నారు కానీ అందరికంటే ఎక్కువ ప్రేమించేవాడు భగవంతుడు. మీరు మర్చిపోయినా, ఏమరపాటుగా ఉన్నా, మీలో వుండి మిమ్మల్ని అనుక్షణము కాపాడుతూ ఉంటాడు.

మరి అలా మనల్ని కాపాడుతున్న భగవంతుడ్ని మనం స్మరించడం అంటే నిత్యము ధ్యానం చేయడమే. అందుకే మహాత్ములు ఎవరు భూమిమీద భగవంతుడ్ని ప్రేమిస్తారో వాళ్ళకి ఆత్మ శ్రద్ధ, ఆత్మ ప్రీతి, ఆత్మ దృష్టి ఉండాలి. ఈ మూడు ఉంటే సర్వజీవుల ఎడల ప్రేమతో, పరోపకార బుద్ధితో జీవిస్తారు అని చెప్తారు.

ఆత్మ మీద ప్రీతి అంటే భగవంతుడి మీద ప్రీతి, భగవంతుడి మీద ప్రీతి అంటే విగ్రహాల్లో దేవుడ్ని చూసి ప్రసాదాలు, నైవేద్యాలు పెట్టడం కాదు. ఆధ్యాత్మిక జీవితంలోకి ఎప్పుడైతే వచ్చారో, గురువులు ఎప్పుడైతే మీకు దొరికారో, సత్యాన్ని ఎప్పుడైతే మీరు తెలుసుకున్నారో, మరి ఆ రోజు నుంచి ఆత్మ అంటే భగవంతుడు కాబట్టే ఆత్మ మీద ప్రీతి ఉండాలి.

అలాగే ఆత్మ మీద శ్రద్ధ ఉండాలి, శ్రద్ధ అంటే ఆత్మకి నిత్య పూజ అంటే ప్రతీ రోజూ ధ్యానం చేయడమే. “శ్వాస మీద ధ్యాస” ద్వారా నిత్యము ప్రాణశక్తితో ఆత్మకు అభిషేకం చేయడమే ఆత్మ పూజ.

ఆత్మ దృష్టి అంటే సృష్టిలో మనం ఏది చూస్తున్నా, ఎంత గొప్పవి చూస్తున్నా, అవి అంత గొప్పగా ఉండడానికి కారణం ఆత్మే, ఆత్మ శక్తి ఉంటేనే అవన్నీ గొప్పగా, అందంగా తయారయ్యాయి అని నిత్యమూ భావిస్తూ ఉండాలి. ఈ మూడు అంటే ఆత్మ మీద ప్రీతి, ఆత్మ మీద శ్రద్ధ, ఆత్మ దృష్టి

ఎప్పుడైతే ఉంటాయో అప్పుడు మీరు ఆత్మస్థితిలోకి మెల్లిమెల్లిగా చేరుకుంటారు.

అంతేకాదు సర్వ ప్రాణుల ఎడల ప్రేమ చూపించాలి. అంటే అన్ని జీవులు ఆత్మ స్వరూపులే అని తెలుసుకుని ఏ జీవిని ద్వేషించకూడదు. కారణం ఎవరిని ద్వేషించినా ఆ భగవంతుని ద్వేషిస్తున్నట్లే కాబట్టి. దాన్నే శంకరాచార్యుల వారు సాక్షిభూత స్థితి అన్నారు.

ఎవరైనా సన్యాసిలా ప్రవర్తిస్తుంటే, వీడు మనసు ప్రభావంలో ఉన్నాడు, అందుకే ఆత్మ గురించి అర్థం కాక, అక్కర్లేని విషయాలకి ప్రాముఖ్యం ఇస్తూ ఆత్మ శక్తిని వృధా చేసుకుంటున్నాడు అని భావిస్తూ మీరు మాత్రం వాడిని సాక్షిగా చూస్తూ వదిలేయాలి.

అదే ఒక జ్ఞాని, ఒక యోగి, ఒక ఋషి నీకు ఎదురైనప్పుడు నాకు మంచి మార్గం చూపించడానికి భగవంతుడే వాడిని నా ముందుకు పంపాడు అని వాడిని గౌరవించాలి. వాడు ధ్యానం చేసి, జ్ఞానం పొందుతూ ఉంటే మీ దృష్టిలో వాడు మంచివాడే. లోకంలో మంచిని విమర్శించే వాళ్ళు కోట్ల మంది ఉంటారు, కాని మంచిని పొగిడే వాళ్ళు అతి కొద్దిమందే వుంటారు.

ఇప్పుడు మీరు కృష్ణుడ్ని తీసుకుంటే ఆయన తన సైన్యాన్ని ఒక ప్రక్కన పెట్టి, తాను ఒక పక్క ఉంటాను అంటే! దుర్యోధనుడికి అర్థం కాక, కృష్ణుడు వద్దు సైన్యం కావాలన్నాడు. అంటే వాడికి భగవంతుడు అవసరం లేదు, భగవంతుడు ఇచ్చేవి కావాలి.

మరి పాండవులు భగవంతుడు కావాలి అన్నాడు, కారణం భగవంతుడు ఉన్నచోటే విజయం ఉంటుంది అని అది చూసి మనకు అర్థమవ్వాలి ఎవరు భగవంతుడ్ని ఆరాధిస్తారో! ఎవరు భగవంతుడ్ని ప్రేమిస్తారో! ఎవరు భగవంతుడి మీద దృష్టి పెడతారో వాళ్ళ జీవితంలో అన్నీ విజయాలే.

కౌరవులని, పాండవులని మనం ఉదాహరణగా తీసుకుంటే భగవంతుడ్ని కోరిన వాళ్ళు ఐదుగురే. భగవంతుడు ఇచ్చినవి కోరిన వాళ్ళు

వంద మంది. అంత సైన్యాన్ని ఇచ్చినా కానీ 100 మందికి విజయం రాలేదు. కానీ శ్రీ కృష్ణుడు తాను ఒక్కడే ఉండి వీళ్ళకు విజయం వచ్చేటట్టు చూసుకున్నాడు.

ధర్మాన్ని ప్రేమించే వాళ్ళు అతి కొద్దిమంది ఉంటారు. అధర్మాన్ని ప్రేమించేవాళ్ళు ఎంతో మంది ఉంటారు. కాని ఎవరికైతే ఆత్మ మీద అంటే భగవంతుని మీద ప్రీతి, శ్రద్ధ, దృష్టి ఉంటాయో వారికి ఎప్పుడూ విజయమే. నీకు ఎందులోనైనా సక్సెస్ రాలేదు అంటే గురువు చెప్పాడుగా నువ్వు ఆ పని చేయడానికి భూమి మీదకి రాలేదని. నువ్వు వెయ్యి కోట్లు సంపాదించడానికి భూమి మీదకి రాలేదు. ఆ వెయ్యి కోట్లు ఎవరి నుంచి వస్తున్నాయో! వాడిని తెలుసుకోవడానికి వచ్చావు. వాడు నీలో అణువంత ఉన్నాడు, ఆ అణువంత వాడిని తెలుసుకుంటే సృష్టి మొత్తం నీ పాదాల మీద పడుతుందని తెలుసుకోవాలి.

మరి ఆత్మ ప్రీతి, ఆత్మ శ్రద్ధ, ఆత్మ దృష్టి ఉన్నప్పుడు మీరు భగవంతునికి ఇష్టమైన పనులే చేస్తారు. అంటే సర్వ ప్రాణుల మీద ప్రేమ చూపిస్తారు, అన్ని జీవులు భగవంతుడే, జీవుల్ని ప్రేమిస్తేనే భగవంతుడు నిన్ను మెచ్చుకుంటాడు, కాబట్టి అహింసా మార్గంలో పయనిస్తారు.

అలాగే పరోపకార బుద్ధితో జీవిస్తారు. అందుకే యోగులు ఎప్పుడూ నేను సుఖపడాలని ఆలోచించరట, నావల్ల లోకానికి ఏం మేలు కలుగుతుంది అని ఆలోచిస్తారట. అటువంటి యోగ జీవితంలోకి మీరు వచ్చారు. అందుచేత భోగం కోసం ఎదురు చూడటం కాదు. మీకు ఇవ్వబడిన వనరులు అనుభవిస్తూ, యోగ జీవితం జీవించడమే మానవ జన్మ పరమార్థం.

అందుకే సృష్టిలో పరమాత్మను తెలుసుకున్న యోగే, జ్ఞానే అసలైన భోగవంతుడు. ఎప్పుడైతే మీరు నిత్యము ధ్యానం చేస్తూ భగవంతుడి మీద ప్రీతి తో ఉంటారో, భగవంతుడి మీద దృష్టి, శ్రద్ధ పెడతారో అప్పుడు మీరు

భూమిమీద సాధించలేనిది  ఏది ఉండదు.

ఒక యోగికే అష్ట సిద్ధులు పాదాక్రాంతం అవుతాయి, సిద్ధులే ఆయనకి అవన్నీ అమర్చి పెడతాయి. ప్రకృతి అంతా కూడా ఆయనకి గులాం అవుతుంది. యోగి ఏది శాసిస్తే అది జరుగుతుంది. అందుకే మహాత్ములు బాహ్య దృష్టిని తగ్గించి అంతర్దృష్టిని పెంచుకుంటారు, అదే  విజయానికి దారి అని చెప్తూ ఉంటారు.

భూమ్మీద నేను సాధించిలేకపోతున్నాను అనే నిరుత్సాహం జ్ఞానం లేని వాడికి ఉంటుంది, జ్ఞానికి నేను సాధించగలను అనే ధైర్యం ఉంటుంది. మీరు ఆత్మతో సంబంధాన్ని త్రెంచుకుంటే అన్నీ అపజయాలే, కాని మీరు ఆత్మతో సంబంధం పెట్టుకుంటే అన్నీ విజయాలే. నిత్యము ధ్యానం చేసేవాడు ఆత్మతో సంబంధం పెట్టుకున్నట్టు. మరి రాళ్లనూ, ఫోటోలనూ పూజిస్తూ, పుణ్యక్షేత్రాలు తిరుగుతూ అక్కడ భగవంతుడు ఉన్నాడు అనుకుంటే ఆత్మతో సంబంధాన్ని వదిలేసుకున్నట్టు.

ఇప్పుడు చాలామందికి చెప్తున్నాం, ఆత్మే భగవంతుడు, ధ్యానమే భగవంతుని అసలైన ఆరాధన అని. కానీ చాలా మందికి అర్థం కావట్లేదు అంటే వాళ్ళకి ఇంకా అర్హత రాలేదు.

ఈ కలియుగంలోనే  విగ్రహారాధన వచ్చింది. మరి ఎందుకు వీళ్ళు విగ్రహారాధన వదలలేకపోతున్నారు అంటే? ధ్యానంలోకి వచ్చే అర్హత లేక, భగవంతుని తెలుసుకునే అర్హత లేక,  మురికి పట్టిన అద్దంలా ఉన్న మనసు వల్ల వదలలేకపోతున్నారు. ఇప్పుడు అద్దం మురికి పడితే మొహం ఎలా కనిపించదో.. మనసు స్వచ్ఛంగా లేకపోతే మనసు వెనకాల ఉన్న ఆత్మ దర్శనం కాదు.

వాళ్ళు సత్వగుణంలోకి రాలేదు కాబట్టి సత్యాన్ని అర్థం చేసుకునే శక్తి వాళ్ళకి ఉండదు. అందుకే ఇవన్నీ తెలుసుకున్న మీరు చాలా

అదృష్టవంతులు. ఆ భగవంతుడి కృప వల్లే పత్రిగారు మీ జీవితాల్లోకి వచ్చి అద్భుతమైన ఆత్మజ్ఞానం ఇచ్చారు.

అందుకే ప్రతి ఒక్క ధ్యాని తెలుసుకోవాల్సింది ఏమిటంటే? మీరు భగవంతుని వైపుకి తిరిగింది బాహ్యమైన కోరికల కోసం కాదు, ఇంతకంటే ఆనందమైన స్థితి భగవంతుడి దగ్గర మాత్రమే ఉంటుంది కాబట్టి. ప్రతి మానవుడికి కూడా ఆత్మ ప్రీతి, ఆత్మ శ్రద్ధ, ఆత్మ దృష్టి ఉండాలి. ఈ మూడు వచ్చినప్పుడు భగవంతుడికి ఇష్టమైన కార్యాలు అంటే సర్వజీవుల ఎడల ప్రేమ చూపిస్తారు, పరోపకార బుద్ధితో జీవిస్తారు.

ఆత్మని మర్చిపోయిన వారు గొప్ప పనులు చేయలేరు, ఆత్మ మీద శ్రద్ధ ఉన్నవారు ఎన్నో గొప్ప కార్యాలు చేయగలరు. పత్రి గారి మాటకి అంత శక్తి వుంది కాబట్టే ఆయన పిరమిడ్లు కట్టమని చెప్పగానే అందరు కడుతున్నారు. ఆయన వాక్కును బ్రహ్మ వాక్కుగా భావించి ఎంతో మంది శిష్యులు ఆ పని చేస్తున్నారు.

రామకృష్ణ పరమహంస చెప్పినప్పుడు వివేకానందుడు కాదనలేదు. నేను చేయగలనని ఆయనకి ధైర్యం ఉంది వెళ్ళాడు. దైవ సహకారం ఆయనకి లభించింది. అలాగే గురువులు చెప్పారంటే మన జ్ఞాన పరిధి పెరిగినప్పుడు మనం సాధన గట్టిగా చేస్తే ఆ దైవం ఏదో ఒక రకంగా సహాయం చేస్తాడు. మానవుడి యొక్క కర్తవ్యం, మానవుడి యొక్క ధర్మం ఏమిటంటే? భూమిమీద దేహం ఉండగా దేహాన్ని సృష్టించిన వాడిని తెలుసుకోవాలి. దానికి ఉన్న ఒకే ఒక్క మార్గం "శ్వాస మీద ధ్యాస". ఇదే పత్రిగారు మనందరికీ బోధించారు.

ఇన్ని రకాలుగా మనం తెలుసుకుంటున్నా ఒక్కొక్కసారి ధ్యానం చేస్తున్నా ఏ లాభము లేదు అని అంటారు. ఈ జన్మకి వచ్చిన మీరు ఏదో గోరంత పుణ్యం వలన ఈ సాధనా మార్గం తెలిసింది. ఎదో కొద్దిగా ధ్యానం చేసి లాభం రావట్లేదు అంటే ఎలా? ఆ పాపాలన్నీ కరగాలి కదా? అవి

కరిగినప్పుడు నీ శక్తి పెరుగుతూ ఉంటుంది. అందుచేత ఏ లాభం రావట్లేదు అని ఎప్పుడూ అనుకోవద్దు. నాలో ఇంకా ఏదో దోషం ఉందని, నాకు శక్తి సరిపోలేదని భావించాలి. అంతే కానీ ధ్యానంలో దోషం, గురువులో దోషం వెతకకూడదు.

ధ్యానంలో, గురువుల్లో దోషాలు వెతికారంటే మీరు ఇంకా అజ్ఞానంలో కూరుకుపోతారు. అలా వెతికితే పరమాత్మని అవమానించినట్టే!

ఎందుకంటే పరమాత్మ దయవల్లే మనకి గురువు వచ్చాడు, ఆ గురువు మనకు సాధన నేర్పించాడు. అంతేకాదు పరమాత్మే ఈ సందేశం గురువు ద్వారా నాకు అందించాడు అని ఆనందంతో గుడిలో ప్రసాదం స్వీకరించినట్టు ఆ సాధనను స్వీకరించాలే కానీ గురువుని, సాధనని అనుమానించితే పరమాత్మని అవమానించినట్టే.

అలా అవమానిస్తే మీకు ఏ సఫలత ఉండదు. అందుకే భగవంతుడి కృప కలగాలి అంటే ఆయన పంపిన గురువు చెప్పిన జ్ఞానాన్ని పెంచుకుంటూ, ఆచరిస్తూ విజయంతో ఒక్కొక్క మెట్టు ఎక్కడమే మీ పని. చివరకు మీర సాధించే విజయం ఏమిటంటే? మీ ఆత్మని సత్యలోకానికి చేర్చడమే.



# श्री तटवर्ती वीर राघवराव के हिन्दी किताब


1. आत्म शास्त्र ।............ Rs.200/-
2. ध्यान विद्या ।............ Rs.160/-
3. भगवद् गीता का सार ।............ Rs.160/-
4. सत्य मार्ग ।............ Rs.160/-
5. मरने से पहले मरना है।............ Rs.130/-
6. गाईडिंग ध्यान क्यों नहीं ?............ Rs.120/-
7. भगवान कौन है।............ Rs.120/-
8. कर्म सिद्धांत ।............ Rs.120/-
9. विज्ञान का अर्थ – निहितार्थ ।............ Rs.120/-
10. ब्रह्म ज्ञान ।............ Rs.100/-
11. यह जीवन क्यों है ?............ Rs.100/-
12. मेहर बाबा का संदेश ।............ Rs.100/-
13. मरने के बाद, साथ में आने वाले विषयों ।............ Rs.80/-
14. भगवत के दृश्यों का अर्थ ।............ Rs.80/-
15. आत्म हंतक कौन होता है ।............ Rs.70/-
16. दुख निवारण का मार्ग............ Rs.75/-
17. उत्तम पुरूष............ Rs.60/-
18. आर्थिक स्थिति बढाना है तो ?............ Rs.60/-
19. निर्वाण मार्ग............ Rs.60/-
20. सत्य............ Rs.50/-
21. क्या हम इस लोक के वासी हैं या परलोक के वासी हैं ?............ Rs.50/-
22. गुरू को पहचानना कैसे ?............ Rs.50/-
23. विद्यार्थियों के विकास के लिए ध्यान विद्या............ Rs.50/-
24. शाकाहार ही मानव का आहार है!............ Rs.50/-
25. संकल्प अर्थात ?............ Rs.40/-

**For Books Contact : TATAVARTHY VEERA RAGHAVARAO**
**Tatavarthyvari Street, BHIMAVARAM-534201.**
**W.G.Dist., A.P. Ph: 94403 09812**

# తటవర్తి రాజ్యలక్ష్మి గారి రచనలు

| | | |
|---|---|---|
| 1) మరోజన్మ | - | రూ.160/- |
| 2) సాధనలో స్థితులు | - | రూ.80/- |
| 3) జ్ఞానమాల | - | రూ.70/- |
| 4) దత్తాత్రేయుని 24 మంది గురువులు | - | రూ.70/- |
| 5) బుద్ధుని సూక్తులు | - | రూ.70/- |
| 6) జీవిత పరమార్థం | - | రూ.70/- |
| 7) గురుపౌర్ణమి విశిష్టత | - | రూ.60/- |
| 8) మానవుడు యోగిగా ఎదగాలంటే? | - | రూ.60/- |
| 9) ఏది సరైన సాధన? | - | రూ.60/- |
| 10)పంచకోశాలు | - | రూ.60/- |
| 11) మానవుని కర్తవ్యాలు | - | రూ.50/- |
| 12) చిత్తవృత్తులు ఎలా ఏర్పడతాయి? | - | రూ.50/- |
| 13) ప్రీతి,భీతి, నీతి | - | రూ.40/- |

పుస్తకముల కొరకు : **తటవర్తి వీర రాఘవరావు**, తటవర్తివారి వీధి, భీమవరం-1. ప॥గో॥జిల్లా. ఆం.ప్ర. సెల్:9440309812,



# Tatavarthy Raghavarao Sir Books in English

| | | |
|---|---|---|
| 1. | Life Science (Part-I) | Rs.120 |
| 2. | Why is Guiding Not Meditation ? | Rs.100 |
| 3. | Die before death! | Rs.120 |
| 4. | The Law of Karma | Rs.100 |
| 5. | What is Meditation? | Rs.80 |
| 6. | True Path | Rs.80 |
| 7. | Why soul-knowledge ? | Rs.70 |
| 8. | What comes after death ? | Rs.70 |
| 9. | How to improve Financial Status ? | Rs.60 |
| 10. | Wisdom is attained only through Meditation | Rs.60 |
| 11. | What is Intention? | Rs.50 |
| 12. | Why is this life? | Rs.50 |
| 13. | Vegetarian Food Is Human Food | Rs.50 |
| 14. | Meditation for the Development of Students | Rs.40 |
| 15. | Non violence and vegetarianism | Rs.40 |

# తటవర్తి వీరరాఘవరావు గారి రచనలు

1) జీవితశాస్త్రం (మొదటి భాగం) - రూ.130/-
2) జీవితశాస్త్రం (రెండవ భాగం) - రూ.130/-
3) జీవిత సత్యాలు - రూ.130/-
4) సత్యమార్గం - రూ.160/-
5) ధ్యాన శక్తి - రూ.130/-
6) ధ్యాన శాస్త్రం - రూ.130/-
7) ఆత్మ శాస్త్రం - రూ.120/-
8) భగవద్గీతా సారం - శ్రీ కృష్ణ సందేశం -రూ.160/-
9) మరణించకముందే మరణించాలి - రూ.130/-
10) జీవిత సూక్ష్మాలు - రూ.130/-
11) "గైడింగ్" ధ్యానం ఎందుకు కాదు? - రూ.120/-
12) గీతాసందేశం - రూ.120/-
13) ఉపమాన ధ్యాన సందేశాలు -రూ.110/-
14) భగవంతుడంటే - రూ.100/-
15) తెలుసుకోండి - రూ.100/-
16) మెహర్‌బాబా సందేశాలు - రూ.100/-
17) మరణం తర్వాత జరిగేది తెలుసుకుంటే కలిగే లాభాలు- రూ.100/-
18) పత్రీజీ చెప్పిన శ్వాస మీద ధ్యాసా? పత్రీజీ చేయించిన మ్యూజిక్ మీద ధ్యాసా? ఏది సరైన ధ్యానం? - రూ.100/-
19) కర్మ సిద్ధాంతం - రూ.80/-
20) ధ్యానమంటే ? - రూ.80/-
21) త్రివిధాలు - రూ.80/-
22) ఉత్తమ పురుషుడు - రూ.80/-
23) శాస్త్రాల అర్థం- అంతరార్థం - రూ.70/-
24) ఆత్మజ్ఞానం ఎందుకు? - రూ.70/-
25) జ్ఞాన జ్యోతి - రూ.70/-
26) జ్ఞాన కుసుమాలు - రూ.70/-
27) మరణం తర్వాత కూడా వచ్చేవి - రూ.70/-
28) షిరిడీ సాయి సందేశాలు - రూ.70/-
29) విద్యార్థుల వికాసానికి ధ్యాన విద్య- రూ.70/-
30) బుద్ధుని సందేశాలు - రూ.70/-
31) భూతదయే దైవత్వం - రూ.70/-
32) ఆత్మహంతకులంటే ఎవరు?- రూ.70/-
33) స్త్రీ జన్మల్లో నేర్చుకునేవి, పురుష జన్మల్లో నేర్చుకునేవి - రూ.70/-
34) ధర్మ సూక్ష్మాలు - రూ.70/-
35) దుఃఖ నివారణామార్గం - రూ.60/-
36) బ్రహ్మజ్ఞానం - రూ.60/-
37) ధ్యానం (పత్రీజీ) - రూ.60/-
38) ధ్యానం వల్లనే జ్ఞానం - రూ.60/-
39) అతీంద్రియ శక్తులు - రూ.60/-
40) ఆలోచించండి - రూ.60/-
41) నిర్వాణ మార్గం - రూ.60/-
42) ధ్యానులకు సూచనలు - రూ.60/-
43) యోగీశ్వరుల సందేశాలు - రూ.60/-
44) సంకల్పమంటే? - రూ.50/-
45) ఈ జీవితం ఎందుకు? - రూ.50/-
46) ఆశ్చర్యం... ఆశ్చర్యం - రూ.50/-
47) ఆర్థిక పరిస్థితి పెంచుకోవాలంటే- రూ.40/-
48) ఛాంపియన్ అవ్వాలంటే? -రూ.40/-
49) బ్రహ్మం అంటే? -రూ.40/-
50) శంకరాచార్యుల వారి జాగ్రత పంచకం -రూ.40/-
51) శంకరాచార్యుల వారి నిర్వాణ షట్కం -రూ.40/-
52) మహాత్ముల సందేశాలు - రూ.40/-
53) సత్యం - రూ.40/-
54) చక్రాలు - రూ.40/-
55) గురువును గుర్తించడం ఎలా? - రూ.40/-
56) భాగవత సన్నివేశాల అంతరార్థం- రూ.40/-
57) మౌన ధ్యానం - రూ.40/-
58) మనం ఇహలోకవాసులమా? పరలోకవాసులమా? -రూ.20/-
59) శాకాహారమే మానవాహారం - రూ.15/-
60) అహింస మరియు శాఖాహారం- రూ.15/-

పుస్తకముల కొరకు : **తటవర్తి వీర రాఘవరావు**, తటవర్తివారి వీధి,
భీమవరం-1. ప॥గో॥జిల్లా. ఆం.ప్ర. సెల్: 9440309812,



మొట్టమొదట పరమాత్మ జ్ఞానాన్నంతా బ్రహ్మదేవునికి శబ్ద రూపంగా వినిపించాడు. శబ్ద రూపంగా బ్రహ్మ విన్నాడు కాబట్టి వాటికి శృతులు అని పేరు వచ్చింది. జ్ఞానం శృతులుగా వుంటే కలియుగంలో మానవులు అర్థం చేసుకోలేరని పరాశర మహర్షి గ్రహించి వ్యాసుని ద్వారా ఆ శృతులని నాలుగు భాగాలుగా విభజించి వేదాలు అని పేరు పెట్టారు.

వేదాలు అంటే జ్ఞానము అని అర్థం. వేదాలు మొత్తం నాలుగుగా విభజించబడ్డాయి. వ్యాసభగవానుడు ఈ వేదాలను చెప్తున్నప్పుడు, గణపతి వ్రాస్తూ.. ఎందుకు ఇవన్నీ వ్రాస్తున్నాము? దీని సారాంశం ఏమిటి? అంటే “పరోపకారాయ పుణ్యం, పరపీడనం పాపం” అని చెప్పాడు.

వ్యాస భగవానుడు అలా రచించి వదలకుండా తన శిష్యుల ద్వారా ఎలా ప్రచారం చేయించాడో! మరి పత్రి గారు తాను బోధించిన జ్ఞానం అంతా కూడా అందరికీ చెప్పండని ఈ జ్ఞానాన్ని ప్రచారం చేయించారు. ఇలా ప్రచారం చెయ్యడం వల్ల 1) చెప్పే శిష్యుడికి మననం అవుతుంది, 2) క్రొత్తవాళ్ళకి శ్రవణం అవుతుంది.

కలియుగంలో అందరూ పొందుతున్న జ్ఞానం వ్యాస భగవానుడు చెప్పిన వేదాల వల్ల ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రాలు, అష్టాదశ పురాణాలు, భారతం వల్లే పొందుతున్నారు. ప్రపంచానికి జ్ఞానాన్ని అందించిన వ్యాస భగవానుని పుట్టిన రోజు అందరూ పండుగగా భావించాలి. అందుకే జ్ఞానులందరికీ గురుపౌర్ణిమ అంటే వ్యాస పూర్ణిమ గొప్ప పండుగ.

**- బ్రహ్మవిద్వరిష్ఠ తటవర్తి రాజ్యలక్ష్మి**

**రూ.60/-**